నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
మంగళవారం30 ఏప్రిల్ 2024 పేజీలు 8
శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు

# రజక యువ కిశోరం కళ్యాణ్

## కావలి కాంగ్రెస్ అభ్యర్థి పొదలకూరి కళ్యాణ్

**నెల్లూరు ప్రతినిధి, మూరంరెడ్డి సుబ్బారెడ్డి (మేజర్ న్యూస్ )**రజకుల ఓట్లతో గెలుపుకు సిద్ధమైన రాజకీయ పార్టీ లు నెల్లూరు జిల్లా లో రజకు లకు పార్టీ టికెట్ లు ఇవ్వడం లో మొండి చేయి చూపాయి. కాంగ్రెస్ పార్టీ సామాజిక న్యాయం పేరుతో రజకుడైనా కావలి యువ కిశోరం పొదలకూరి కళ్యాణ్ కు కావలి అసెంబ్లీ అభ్యర్థి గా భీఫారం ఇచ్చింది. దీంతో జిల్లా లోని రజకుల ఓట్లు గుంప గుత్తుగా కాంగ్రెస్ కు పడుతాయని ఆ పార్టీ భావిస్తుంది. కావలి పట్టణం కు చెందిన వెనుక బడిన వర్గానికి చెందిన (రజక ) పొదలకూరి కళ్యాణ్ కావలి నియోజకవర్గం కాంగ్రెస్ అభ్యర్థి గా నామినేషన్ వేసి జోరుగా ప్రచారం ప్రారంభించారు. కాంగ్రెస్ పార్టీ అధినేతలు ప్రజలు కోసం చేసిన త్యాగాలను గుర్తు చేస్తూ, కాంగ్రెస్ పార్టీ పేదల కోసం చేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ఓట్లు అడుగుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వస్తే 10సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తుందని, దీంతో పరిశ్రమలు కో కొల్లుగా వచ్చి నిరుద్యోగ సమస్య తీరుతుందని యువత కు తెలియజేస్తున్నారు. అమరావతి రాజధాని గా చేసి రాజధాని లేని రాష్టం కు అద్భుతమైన రాజధాని నిర్మాణం జరుగుతుందని చెబుతున్నారు. పోలవరం ప్రాజెక్టు ను త్వరగా పూర్తి చేసి అన్నదాత లను ఆదుకుంటామని చెబుతూ ఓట్లు అడుగుతున్నారు. తాను వెనుక బడిన వర్గాల నుంచి వచ్చిన సామాన్యమైన వ్యక్తి ని అని తనను గెలిపిస్తే ప్రజలు తన ఇంట్లోకి నేరుగా వచ్చి సమస్యలు తెలుపుకునే వీలు ఉంటుందని తెలిపారు. తనకు టికెట్ ఇచ్చిన కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ, ఆంధ్రప్రదేశ్ పి. సి. సి. అధ్యక్షురాలు వై. ఎస్. షర్మిల కు రుణ పడి ఉంటానని తెలిపారు.



నెల్లూరు పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీలో ఉన్నా మాజీ కలెక్టర్ కె. రాజు ను,కావలి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీ చేస్తున్న తను ను ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని ప్రచారం లో కోరుతుండడం అందరిని ఆకర్షిస్తుంది. విమర్శలకు తావు లేకుండా గెలిస్తే తను, పార్టీ ఏమి చేస్తుందో చెబుతూ ప్రజలను ఓట్లు అడుగుతున్న కళ్యాణ్ కు ప్రజల మన్ననలు లభిస్తున్నాయి.

**సమాజ సేవలో కళ్యాణ్.......**

వెనుకబడిన వర్గాల నుంచి వచ్చిన పొదలకూరి కళ్యాణ్ సమాజ సేవలో ముందు ఉంటున్నారు. అనాధ పిల్లల పై ప్రేమ చూపిస్తూ తన స్వంత నిధులతో 100మంది అనాధ పిల్లలకు భోజన వసతి ఏర్పాటు చేయడం తో పాటు విద్యా బుద్దులు చెప్పిస్తున్నారు. కరోనా సమయం లో సైతం బయట కు వచ్చేందుకు బయపడుతుండే సమయం లో సాటి వారిని ఆదుకోవాలనే ఉద్దేశ్యం తో ప్రజలకు నిత్యవసర వస్తువులు, కూరగాయలు పంచి అందరి చేత శభాష్ అనిపించుకున్నారు. తన వద్దకు ఆర్ధిక సమస్యలతో వచ్చిన వారికి తన చేతనైనంత సహాయం చేస్తూ పేదలను ఆదుకోవడం లో ముందు ఉంటున్నారు.



**బయో డేటా : పేరు :పొదలకూరి కళ్యాణ్.**
**తల్లీ : ఆదిలక్ష్మి తండ్రి : శ్రీనివాసులు పుట్టిన తేది : 1-1-1983.**
**అడ్రెస్స్ : కావలి పట్టణం వృత్తి : వ్యాపారం**
**పోటీచేస్తున్న పార్టీ : కాంగ్రెస్ నియోజకవర్గం : కావలి**

## ఉదయగిరి ని జిల్లా కేంద్రం చేయడమే నా లక్ష్యం

**-మెట్టు ప్రాంత రైతులను ఆదు కుంటా**
**-వలసలను నివారిస్తా,**
**-ఇచ్చిన హామీని నిలబెట్టుకుంటా.**
**-ఉదయగిరి నియోజకవర్గ కాంగ్రెస్ ఎమ్మెల్యే అభ్యర్థి అనిల్ కుమార్ రెడ్డి.**



**కలిగిరి (మేజర్ న్యూస్ )**మండల కేంద్రమైన కలిగిరిలోని పొలంపాడు, వీరారెడ్డి పాలెం, అయ్యపు రెడ్డిపాలెం, కొండూరు గ్రామాలలో ఉదయగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గా పోటీచేస్తున్న సోము అనిల్ కుమార్ రెడ్డి ఇంటింటి కి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశ పెట్టిన పథ కాలు గురించి వివరిస్తూ ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అయ న మాట్లాడుతూ మెట్ట ప్రాంతమైన ఉదయగిరిని జిల్లా కేంద్రంగా చేయ డమే నా ముఖ్య ఉద్దేశమన్నారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీని నిల బెట్టుకుంటానన్నారు. కేంద్రంలో రాబోయేది కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ విడిపోయినప్పుడు ఆంధ్రప్రదేశ్ కు కాంగ్రె స్ పార్టీ హామీ ఇచ్చిన ప్రత్యేక హెూదా, విభజన హామీలు, విశాఖ రైల్వే జోన్ పలు రకాల హామీలను కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుంద న్నారు.

కాంగ్రెస్ పార్టీ తరుపున పోటీ చేస్తున్న తనకు మీ అమూల్య మైన ఓటు తో అఖండ మెజారిటీతో గెలిపించాలని కోరా రు.రైతులను ఆదుకొనే ప్రభుత్వం ఒక్క కాంగ్రెస్ నే అన్నారు. విద్యా, వైద్యం, నీటి సమస్యలను అధికారం లోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామన్నారు. ఇంటింటి ప్రచారం లో అనిల్ కుమార్ రెడ్డి కి ఘన స్వాగతం పలుకుతూ పూల వర్షం కుపిస్తున్నారు.ఈ కార్యక్రమం లొ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గున్నారు.

## చంద్రబాబు వస్తే కరువు- కాటకం తాండవం

**.- వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల**

**- ఆమంచర్ల ఆదాల రోడ్ షో**



**నెల్లూరు రూరల్ ( మేజర్ న్యూస్)** చంద్రబాబు నాయుడు పేరు చెబితే కలలో కూడా నిద్ర లేచి మరి చెప్పే పథకం ఏమైనా ఉందంటే కరువు-కాటకమని రాష్ట్రంలో తిరిగి పొరపాటున చంద్రబాబు నాయుడు అధికారంలోకి వస్తే ఇప్పుడు వస్తున్న సంక్షేమ పథకాలు అన్నీ కూడా ఆగిపోవడం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి అన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గం పరిధిలోని ఆమంచర్ల గ్రామంలో సోమవారం సాయంత్రం ఆయన ఎన్నికల ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను అల్లూరు, సర్వేపల్లి, నెల్లూరు పార్లమెంట్, రూరల్ ఇన్చార్జిగా పనిచేసిన సమయాల్లో ఎక్కడ కూడా ఎవరిని బెదిరించినట్లు, వేధించినట్లు, కేసులు పెట్టినట్లు, ఇబ్బంది పెట్టినట్లు ఎక్కడ కనిపించిన దాఖలు లేవని ఈ విషయాన్ని ప్రజలందరూ ఒక్కసారి ఆలోచించి మంచికి చోటు ఇవ్వాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. తన 25 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎక్కడా కూడా, ఎప్పుడో కూడా చిన్న అవినీతి మచ్చ కూడా తన పైన లేదని ఆ అంశాలను కూడా ప్రజలు పరికణాలోనికి తీసుకొని తనకు రానున్న ఎన్నికల్లో మంచి మద్దత్తు అందించాలని వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి కోరారు. భవిష్యత్తులో ప్రజలందరూ సంపూర్ణ ఆయురారోగ్యాలతో, సంతోషాలతో జీవించాలని మనస్ఫూర్తిగా భగవంతుని కోరుకుంటున్నానని వైసీపీ రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి చెప్పారు. ఎంపీ అభ్యర్థిగా

మిగతా 2లో

## ఆత్మకూరును ఎంప్లాయ్మెంట్ హబ్ గా మారుస్తా

**-ఆనం ది ఊసరవెల్లి రాజకీయం**

**-దగాకోరు మాటలు మానుకోవాలి**

**-ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి**



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** ఆత్మకూరు నియోజకవర్గాన్ని ఎంప్లాయ్మెంట్ హబ్ గా మారుస్తానని, నిరుద్యోగులకు ఐదువేల ఉద్యోగాలు కల్పించడమే తన లక్ష్యం అని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రం రెడ్డి అన్నారు. అనంతసాగరం మండలంలోని ఆ మాని సిరివెళ్ల, ఇనగలూరు, వెంగంపల్లి, చాపురాళ్లపల్లి, అగ్రహారం తదితర గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ప్రజలు ఆయనకు

మిగతా 2లో

## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

**- కేంద్ర బలగాలతో కవాతు - జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీజ్**



**నెల్లూరు క్రైమ్ ( మేజర్ న్యూస్)**సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీజ్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా వ్యాప్తంగా కేంద్ర బలగాలతో కవాతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రశాంత ఎన్నికలే లక్ష్యంగా, ఓటర్లకు ధైర్యం, చైతన్యవంతులను

మిగతా 2లో

# నెల్లూరు నియోజకవర్గం

## ఏసీ మార్కెట్లో వాటర్ సమస్యను పరిష్కరిస్తా...
## - వ్యాపారాలు బాగా జరిగితేనే...డెవలప్‌మెంట్ ఉంటుంది

- గత ఐదేళ్లుగా రాష్ట్రంలో అరాచకాలు...దౌర్జన్యాలే
- డెవలప్‌మెంట్, వ్యాపారాలు పూర్తిగా నిల్
- అధికారంలోకి రాగానే వ్యాపారాస్తుల సమస్యలను పరిష్కరిస్తాం
- నన్ను,శ్రీధర్‌రెడ్డిలను ఎమ్మెల్యేలుగా, వేమిరెడ్డిని ఎంపీగా ఆశీర్వదించండి
- మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలందరూ సైకిల్ గుర్తుపై ఓటేయండి
- మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ
- నెల్లూరు ఏసీ కూరగాయల మార్కెట్లో నారాయణ, వేమిరెడ్డి, శ్రీధర్‌రెడ్డిలు ఎన్నికల ప్రచారం



నెల్లూరు సిటీ (మేజర్ న్యూస్)మేం అధికారంలోకి రాగానే... నెల్లూరు నగరం మద్రాస్ బస్టాండ్ వద్ద ఉన్న ఏసీ కూరగాయల మార్కెట్లో వాటర్ సమస్యను పరిష్కరిస్తామని... మాజీ మంత్రి, నెల్లూరుసిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ వ్యాపారస్తులందరికి హామీ ఇచ్చారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా... ఆయన ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డిలతో కలిసి పర్యటించారు. ముందుగా వారికి వ్యాపారస్తులందరూ ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా మార్కెట్లోని ప్రతీ ఒక్క వ్యాపారస్తుడిని ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ...వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. 2024లో వచ్చేది మన ప్రభుత్వమేనని...రాగానే మార్కెట్లో వాటర్ సమస్యతోపాటు...ఇంకా ఏ సమస్యలున్నా మీ అందరితో చర్చించి పరిష్కరిస్తామని నారాయణ హామీ ఇచ్చారు. అధికారంలోకి రాగానే మార్కెట్లోని వ్యాపారాస్తులందరితో చర్చించి...వారి సమస్యలన్నింటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. వ్యాపారాలు బాగా జరగాలంటే...రాష్ట్రంలో అభివృద్ధి ఉండాలన్నారు. అందుకు చంద్రబాబుని ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందన్నారు. కేంద్రంలో కూడా ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని...ఫండ్స్ కు ఎలాంటి ఇబ్బంది ఉండదని...డెవలప్‌మెంట్, సంక్షేమం రెండూ అభివృద్ధి జరుగుతాయన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ప్రజలు, వ్యాపారాస్తులందరూ సైకిల్ గుర్తుపై ఓటేసి... ఎంపీగా నన్ను, సిటీ ఎమ్మెల్యేగా నారాయణను, రూరల్ ఎమ్మెల్యేగా శ్రీధర్‌రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

## మహిళల ఆర్థిక స్వావలంబనే సీఎం జగన్ లక్ష్యం

## వైఎస్సార్సీపీ యువనేత నేహారెడ్డి



నెల్లూరు, (మేజర్ న్యూస్) .మహిళల ఆర్థిక స్వావలంబనకు ముఖ్యమంత్రి శ్రీ జగన్మోహన్ రెడ్డి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని, మహిళలు ఆర్థికంగా సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందేలా వైఎస్సార్సీపీ ప్రభుత్వం అనేక సంస్కరణలు చేపట్టిందని పార్టీ యువనేత, నెల్లూరు వైఎస్సార్సీపీ లోక్ సభ అభ్యర్థి విజయసాయి రెడ్డి కుమార్తె నేహారెడ్డి అన్నారు. మహిళలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని. ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటామని భరోసా ఇచ్చారు. మేరకు నెల్లూరు నగరంలో సోమవారం టైలరింగ్, బ్యూటీషియన్, ఇతర కోర్సుల్లో స్వయం ఉపాధి శిక్షణ పొందుతున్న మహిళల ఆధ్వర్యంలో నిర్వహించిన ఆత్మీయ సమావేశం, ముఖాముఖి కార్యక్రమంలో తల్లి సునంద రెడ్డితో కలిసి పాల్గొన్నారు. నెల్లూరు ఎంపీగా తన తండ్రి విజయసాయిరెడ్డిని, సిటీ ఎమ్మెల్యేగా ఖలీల్ అహ్మద్ ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో నెల్లూరు మున్సిపల్ కార్పొరేషన్ కోప్షన్ కార్పొరేటర్ సయ్యద్ మొబీనా, వైఎస్సార్సీపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు మొయిల్ల గౌరి, రాష్ట్ర కార్యదర్శి హిమబిందు, పార్టీ నేతలు మాధవి వర్మ, బెందాళం పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## చంద్రబాబు వస్తే కరువు- కాటకం తాండవం

విజయసాయిరెడ్డి రూరల్ నుంచి తనను గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆమంచర్ల గ్రామ వైఎస్ఆర్సిపి నాయకులు మందర రత్నయ్య, మందర నరసింహులు, కొమ్మి శివాజీ నాయుడు, సురేందర్ రెడ్డి, దేగ గంగయ్య, షేక్ కరిముల్లా, షేక్ బాబు, గోపి, షేక్ జిలాని, బి మోహన్ రెడ్డి, కే గోపాల్ రెడ్డి తదితలతో పాటు డీసీసీబీ మాజీ అధ్యక్షులు ఆనం విజయ కుమార్ రెడ్డి, రాష్ట్ర పార్టీ జాయింట్ సెక్రెటరీ వై.వి రామిరెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి, రాష్ట్ర సేవాదళ్ అధ్యక్షులు పాలెం సుధీర్ కుమార్ రెడ్డి, ఎంపీపీ బూడిద విజయ్ కుమార్ యాదవ్, రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి సిహెచ్ హరిబాబు యాదవ్, నియోజకవర్గ పరిశీలకులు మల్లు సుధాకర్ రెడ్డి, రూరల్ మండల పార్టీ అధ్యక్షులు పుచ్చలపల్లి రాంప్రసాద్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు వేమిరెడ్డి అశోక్ రెడ్డి, స్వర్ణ వెంకయ్య, బద్దెపూడి రవీంద్ర, చెన్నారెడ్డి హరిచంద్రారెడ్డి, ఆమంచర్ల గ్రామపంచాయతీ వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.

## ఆత్మకూరును ఎంప్లాయ్మెంట్ హబ్ గా మారుస్తా

అడుగడుగున బ్రహ్మరథం పట్టారు. గడపగడపకు వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించి ప్రజా ప్రభుత్వానికే మరలా ఓటు వేయాలని విజ్ఞప్తి చేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలో వివిధ పరిశ్రమల ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానన్నారు. తద్వారా వేల ఉద్యోగాల కల్పనకు నాంది పలుకుతామన్నారు. ఆనం స్వభావం ఊసరవెల్లి తరహాగా ఉంటుంది అన్నారు. నియోజకవర్గ రైతుల కు సాగునీటి పంపిణీ విషయంలో తనపై అబద్ధపు ప్రచారం చేయడం ఆనం రామనారాయణరెడ్డి మానుకోవాలన్నారు. ముఖ్యమంత్రితో ప్రత్యేకంగా సంప్రదించి ఉత్తర కాలువ ద్వారా సోమశిల జలాలను ఆరు టీఎంసీల మేర ఆత్మకూరుకు తరలించి తన చిత్తశుద్ధిని చాటుకున్నానని తెలిపారు. జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశంలో ఏనాడు ఆనం రైతుల ప్రయోజనాల మేరకు ఏ అంశాన్ని మాట్లాడిన దాఖలాలే లేవన్నారు. కూటమి పార్టీల కుట్రలను రాష్ట్ర ప్రజలు తమ అమూల్యమైన ఓటుతో బుద్ధి చెబుతారని అన్నారు. ప్రచారంలో భాగంగా ఇసుకపల్లి సర్పంచ్ పార్లపల్లి రవికుమార్ రెడ్డి, పాల వరలక్ష్మమ్మ ఆధ్వర్యంలో టిడిపి వార్డు సభ్యుడు మారిల్ల శ్రీనివాసులు 15 కుటుంబాలతో వైఎస్ఆర్సిపిలోకి చేరారు. మేకపాటి వారికి పార్టీ కండువాలు వేసి సాదరంగా ఆహ్వానం పలికారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

చేయుటకు నెల్లూరు పోలీసుల ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నామన్నారు. ఈ క్రమంలో డి.ఎస్.పి, సిఐ ల పర్యవేక్షణలో నెల్లూరు నగరం తో పాటు అల్లూరు, వింజమూరు స్టేషన్ ల పరిధిలలోని సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు, తదితర ప్రాంతాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహిస్తూ ఓటర్లను అవగాహన పరుస్తున్నామన్నారు. ప్రజల్లో ఉన్న భయాందోళనను పోగొట్టి, రాజ్యాంగం ద్వారా సంక్రమించిన ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ప్రజలందరూ ఎలాంటి ప్రలోభాలకు గురికావద్దని, రాబోయే సార్వత్రిక ఎన్నికలను ప్రశాంత యుతంగా, స్వేచ్ఛాయుత వాతావరణంలో నిర్వహించేందుకు ప్రజలందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. ఎక్కడైనా ఓటర్లను ప్రలోభాలకు గురి చేస్తే కఠిన చర్యలు హెచ్చరించారు.

## అహంకారంతో రాష్ట్రాన్ని జగన్ విధ్వంసం చేశారు

## - జనసేన నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు.



నెల్లూరు (మేజర్ న్యూస్)అహంకారంతో రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి విధ్వంసం చేశారని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్‌బాబు విమర్శించారు. సోమవారం నెల్లూరు నగరంలోని 16వ డివిజన్ గుర్రాల మడుగు సంఘంలో జనసేన నాయకులు, టీడీపీ నాయకులతో కలిసి ఆయన ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రతి ఇంటికి వెళ్లి సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా సుజయ్‌బాబు మాట్లాడుతూ మే 13న జరగనున్న ఎన్నికల్లో నెల్లూరు సిటీకి సంబంధించి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో ఉన్న పొంగూరు నారాయణ, ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, చంద్రబాబు నాయుడు నిలబెట్టిన అభ్యర్థులు గెలవబోతున్నారని జోస్యం చెప్పారు. నెల్లూరు నగరం అభివృద్ధికి ఆమడ దూరంలోఉందని విమర్శించారు. నెల్లూరు నగరం నుంచి రౌడీమూకలను తరిమేస్తామన్నారు. ఒక్కసారి వైసీపీ ప్రభుత్వానికి ఓటు- వేసి మోసపోయామని, ఈసారి ఆ తప్పు చేయమని, నిత్యావసర సరుకులు పెట్రోల్, కరెంటు-, ఛార్జీలు విపరీతంగా పెంచేశారని మేము ఏం తినాలి, ఎలా బతకాలి అంటూ ప్రజలు తమ వద్ద ఆవేదన వ్యక్తం చేస్తున్నారన్నారు..ఈ కార్యక్రమంలో జనసేన 16వ డివిజన్ ఇన్‌చార్జి షేక్ సాయిబాబు, జనసేన నగారా ప్రధాన కార్యదర్శులు అజయ్ బాబు , కాంతర్ జనసేన డివిజన్ ఇంచార్జులు , శ్రీమంతుల కిషోర్ , అమీర్జాన్ , నాగూరు బాబు , వెంకటేష్ , ప్రతాప్ స్థానిక జనసేన డివిజన్ నాయకులు నరహరి , వెంకటరమణ, విశ్వ , సత్యం , సుధాకర్ ఈ కార్యక్రమం లో స్థానిక జనసేన తెలుగుదేశం నాయకులు పాల్గొన్నారు.

# నెల్లూరు రూరల్ నియోజకవర్గం

## నెల్లూరు పార్లమెంటు బరిలో 14 మంది

## ... స్వతంత్ర అభ్యర్థులకు గుర్తులు కేటాయింపు



నెల్లూరు ( మేజర్ న్యూస్) నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గ ఎన్నికలకు నామినేషన్ లు వేసిన అభ్యర్థులకు ఎన్నికల గుర్తులు కేటాయించామని జిల్లా కలెక్టర్ ఎం.హరి నారాయణన్ వెల్లడించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లోని తిక్కన ప్రాంగణంలో జిల్లా కలెక్టర్ నెల్లూరు పార్లమెంట్ నియోజక వర్గానికి నామినేషన్ వేసిన అభ్యర్థులకు ఎన్నికల గుర్తులను ఎన్నికల పరిశీలకులు మరియు రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కేటాయించారు. నెల్లూరు పార్లమెంట్ నియోజకవర్గం అభ్యర్థులు 14 మంది ఎన్నికల్లో పోటీ చేస్తున్నారన్నారు. కొప్పాల రాజు ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ కు హస్తం గుర్తును, వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి తెలుగుదేశం పార్టీకి సైకిల్ గుర్తును కేటాయించామన్నారు. నాసిన భాస్కర్ బహుజన శ్రామిక పార్టీకి ఏనుగు గుర్తును, వేణు%శీ%బాక విజయ సాయి రెడ్డి యువజన శ్రామిక రైతు కాంగ్రెస్ పార్టీకి ఫ్యాన్ గుర్తును, జాజుల సోమశేఖర్ జై భారత్ నేషనల్ పార్టీ కు టార్చి లైట్ ను, తలారి వెంకయ్య జై భీమ్రావు భారత్ పార్టీకి కోటు గుర్తును, నక్క దినేష్ భారత్ చైతన్య యోజన పార్టీకి చెరుకు రైతు, పుంగనూరు ప్రసన్న గణపతి రాడికల్ పార్టీ ఆఫ్ ఇండియాకి కత్తెర గుర్తును, మల్లేపల్లి రఘు నవరంగ్ కాంగ్రెస్ పార్టీకి బకెట్ గుర్తును, మన్నేపల్లి వివేక్ రెవ్యులేషనరీ సోషలిస్ట్ పార్టీకి పారాపలుగు గుర్తును కేటాయించారు. షేక్.మహబూబ్ బాషా రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియాకి కుట్టు మిషన్ ను. ముజ్బీర్ రెహమాన్ పిరమిడ్ పార్టీఆఫ్ ఇండియాకు టెలివిజన్ గుర్తును, షేక్. షఫీ అహ్మద్ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ కు సింహం గుర్తును, కొప్పాల రఘు ఇండిపెండెంట్ అభ్యర్థికి గ్యాస్ సిలిండర్ గుర్తును కేటాయించారు. ఈకార్యక్రమంలో సాధారణ పరిశీలకులు రామ్ కుమార్ గౌతమ్, నితిన్ సింగ్ బదూరియా, జిల్లా రెవెన్యూ అధికారి ఎస్ లవన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఎన్నికలు శాంతియుతంగా జరిగేందుకు పటిష్ట చర్యలు

## ... జనరల్ అబ్జర్వర్ రామ్మోహన్ శర్మ



నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్) ఎన్నికలు శాంతియుతంగా సజావుగా జరగటానికి జిల్లా యంత్రాంగం సమర్థవంతంగా వ్యవహరించాలని ప్రత్యేక జనరల్ అబ్జర్వర్ రామ్మోహన్ మిశ్రా సూచించారు. సోమవారం సాయంత్రం అయనా ఎన్నికల కమాండ్ కంట్రోల్ సెంటర్లో జిల్లా కలెక్టర్, ఎస్పీ, కేంద్ర పరిశీలకులు, నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మిశ్రా మాట్లాడుతూ టెక్నాలజీ వినియోగిస్తూ ఎన్నికల నిర్వహణ చేస్తున్నందుకు జిల్లా యంత్రంగాన్ని ఆయన అభినందించారు. సీజర్ ల లో పట్టుబడిన నగదు వస్తువుల విషయంలో సామాన్య ప్రజలకు ఇబ్బంది లేకుండా చూడాలని ఆయన అన్నారు. పోలీస్ బలగాల సరిపోతాయా ఇంకా అవసరం ఉందా ఎస్పీ ని కోరగా ఇతర రాష్ట్రాల నుండి పోలీసు బలగాలను తీసుకుంటున్నామని ఆయన వివరించారు.కమాండ్ కంట్రోల్ చేరుకున్న ప్రత్యేక అబ్జర్వర్ ఎన్నికల నిర్వహణ కోసం తీసుకుంటున్న చర్యలపై ఏర్పాటుచేసిన ఫోటో ఎగ్జిబిషన్ను ఆయన తిలకించారు. ఇతర జిల్లాలో ఓట్లు ఉన్నవారికి ఓటు హక్కు వినియోగించుకోవడానికి నెల్లూరులో ఫెసిలిటేషన్ సెంటరు ఏర్పాటు .,ఇదే జిల్లాలో ఓటుహక్కు ఉన్నవారికి ఆయా నియోజకవర్గాల్లో ఫెసిలిటేషన్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నా మ న్నారు. ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి టీమ్‌లను నియమించి కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి పర్యవేక్షిస్తున్నట్లు చెప్పారు. ఈ సమావేశంలో జనరల్ అబ్జర్వర్స్ రామ్ కుమార్ గౌతమ్, నితిన్ సింగ్ బాధురియా, పోలీస్ అబ్జర్వర్ అశోక్ పి దుదే, ఎన్నికల వ్యయ పరిశీలకులు జ్యోతి మోయ్ బైలంగ్, కంచన్ రామ్ మీనా, ప్రసాద్ దత్తాత్రేయ ఎస్పీ అరిఫ్ అఫీజ్,డి ఆర్ ఒ లవన్న, ట్రైనీ కలెక్టర్ సంజనా సింహ ,ఎస్పీ సౌజన్య, పాల్గొన్నారు.

# కోవూరు నియోజకవర్గం

## వైసీపీ నుంచి టిడిపిలోకి ఆగని వలసలు



బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:- అసెంబ్లీ ఎన్నికల వేల కోవూరు నియోజకవర్గ వ్యాప్తంగా వైసిపి నుండి భారీగా వలసలు పెరుగుతుండడం. ఇందుకు తోడు వేమిరెడ్డి దంపతులు ప్రజలకు ధైర్యంగా ముందుకు రండి ఎల్లప్పుడూ మేము అండగా ఉంటాం అంటూ ప్రకటించడంతో ప్రతిరోజు చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. ఇందులో భాగంగా ఏమి రెడ్డి ప్రశాంతి రెడ్డి సోరా శ్రీనివాసరెడ్డి , పెనుబల్లి సర్పంచ్ ఓడ పెంచలయ్య సమక్షంలో సోమవారం మండలంలోని పెనుబల్లి గ్రామానిచెందిన మార్కెటింగ్ డైరెక్టర్, మాజీ ఎంపీటీసీ జొన్నవాడ ప్రసాద్, ఆయన అనుచరులతో కలిసి 50 మంది వైసీపీ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారిని వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి కండువాలు వేసి సాధారణంగా ఆహ్వానించారు. అంతేకాకుండా వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డి మాట్లాడుతూ తనను నమ్మి పార్టీలోకి చేరిన ప్రతి ఒక్కరిని అభినందించారు. మరి ముఖ్యంగా ఈ ఎన్నికలు చాలా కీలకమైనవి . మీరంతా కష్టపడి పని చేసి భారీ మెజార్టీతో నన్ను గెలిపించాలని, అలాగే నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పందిళ్ళ పల్లె సుబ్బారెడ్డి, కడివేటి హరి రెడ్డి, కొండారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## మరోసారి ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి.

### - కోవూరు వైసీపీ అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి.



విడవలూరు మేజర్ న్యూస్.రాష్ట్ర ప్రజలు మరోసారి జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు సిద్ధంగా ఉన్నారని కోవూరు వైసీపీ అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి అన్నారు మండలంలోని దంపూరు, వావిళ్ళ, వరిని, దండిగుంట, గాదెలదిన్నె ,గ్రామాలలో సోమవారం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐదు సంవత్సరాలు కనిపియని టిడిపి నాయకులు కార్యకర్తలు ఎన్నికల సమయంలో ప్రజలను మోసం చేసేందుకు వారు మధ్యకు వస్తున్నారని ఆరోపించారు కోవూరు టిడిపి అభ్యర్థిగా కోటీశ్వరులను నాకు పోటీగా బరిలో దింపారని వారి వద్ద డబ్బులు తీసుకొని ఫ్యాను గుర్తుకు ఓట్లు వేయాలని ఆయన కోరారు కరోనా సమయంలో కూడా వైసిపి నాయకులు కార్యకర్తలు ప్రజల మధ్య ఉన్నారని గుర్తు చేశారు పొరపాటున టిడిపికి ఓటు వేస్తే వాలంటరీ వ్యవస్థ రద్దు చేయడం జరుగుతుందని సంక్షేమ పథకాలు ఇంటికి రావని ఆయన పేర్కొన్నారు మే నెల 13వ తేదీన జరిగే ఎన్నికల్లో ప్రతి ఓటర్లకు ఇచ్చే రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుపై వేసి నెల్లూరు ఎంపీగా విజయసాయిరెడ్డిని కోవూరు ఎమ్మెల్యేగా తనను గెలిపించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తుమ్మల లక్ష్మయ్య, సర్పంచులు సురేందర్ రెడ్డి, రావెళ్ల మల్లికార్జున రావు, సుప్రజ , తుమ్మల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ భక్తవత్సలయ, నాయకులు అచ్యుత్ కుమార్ రెడ్డి ,నవీన్ కుమార్ రెడ్డి ,లక్ష్మీనారాయణ రెడ్డి ,శశి ,మురళి ,ఉదయ భాస్కర్, చెంచురత్నం ,ప్రసాద్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో సమస్యలు పరిష్కరిస్తాం

బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్ :- గ్రామాలలోని సమస్యలు తెలుగుదేశం పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరిస్తామని కోవూరు నియోజకవర్గ ఎన్ డి ఏ అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి అన్నారు. మండలంలోని మినగల్లు, పంచేడు గ్రామాలలో సోమవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. తొలుత మినగల్లు గ్రామంలో ఆంజనేయ స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అనంతరం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఆమెకు అడుగడుగున బ్రహ్మరథం పట్టారు. మహిళలు కర్పూర హారతులు ఇచ్చి, గుమ్మడికాయలు కొడుతూ ఘనంగా స్వాగతం పలికారు. చంద్రబాబు నాయుడు ఆశీస్సులతో మీ ఆడపడుచు గా ముందుకు వచ్చానని నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అమూల్యమైన ఓటుని సైకిల్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పంచీడుగ్రామానికి ఫౌండేషన్ ద్వారా చాలా సంవత్సరాల క్రితం వాటర్ వాటర్ ట్యాంక్ ఏర్పాటు చేశారు. గ్రామంలో చాలా మనము ఇప్పుడున్న ఇక్కడ ఒక వైసీపీ నాయకుడు ఉన్నాడు అనుకుంటాను అతను మా దగ్గరకు వచ్చేవాడు ఎందుకంటే మేము కూడా అప్పుడు వైసీపీ పార్టీలో ఉన్నామని గ్రామానికి సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. ముస్లింలకు స్మశానానికి ఫౌండేషన్ ద్వారా నిధులు ఇచ్చామని దానిని ఏర్పాటు చేశారో లేదో తెలియదు అన్నారు. ఆంజనేయ విగ్రహానికి నిధులు అడిగితే ఫౌండేషన్ ద్వారా నిధులు ఇచ్చామన్నారు. అది కూడా ఆ నాయకుడు ఖాతాలో జమ చేసుకున్నారని అందరూ చెప్పడం జరిగిందన్నారు. గ్రామంలో ప్రధాన సమస్య డ్రైనేజీ సమస్య అధికారంలోకి వచ్చిన తర్వాత పరిష్కరిస్తామన్నారు.



తెలుగుదేశం పార్టీ జాతీయ అధికార ప్రతినిధి పోలంరెడ్డి దినేష్ రెడ్డి, ఎర్రం రెడ్డి గోవర్ధన్ రెడ్డి, సురా శ్రీనివాసులు రెడ్డి, జడ్పిటిసి సురా ప్రదీప, పుట్ట లక్ష్మీ సుబ్రహ్మణ్యం నాయుడు, పుట్ట ధనలక్ష్మి. ఎంవి శేషయ్య బత్తల హరికృష్ణ ,టల్లూరు ప్రభాకర్ రెడ్డి ,పుట్ట రంగనాథ, అందే ప్రత్యూష, సుమలత, కాటంరెడ్డి సురేష్ రెడ్డి, ద్వారకనాథ్ రెడ్డి, నాగిరెడ్డి కీర్తన, తులసి సురేష్, సంకవరపు నరసింహులు, అల్లం నారయ్య, అల్లం శ్రీనివాసులు, బాలు శ్రీనివాసులు, కొత్తపల్లి బాలకృష్ణ, గుత్తా శ్రీనివాసులు, తిరువాయిపాటి నందకుమార్, బాలా కుమార్, రాఘవరెడ్డి, వోడా పెంచలయ్య, జొన్నవాడ ప్రసాద్, జొన్నవాడ సర్పంచ్ పెంచలయ్య, పురిమి హరనాథ్, గొల్లనపల్లి ఉమామహేశ్వరరావు ,గద్దె నరసింహులు, వెంకటరత్నం, సుబ్బారావు, శ్రీనివాసులు, వినయ్ నారాయణ, కాసా శ్రీనివాసులు, అంకయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టిడిపి నుంచి వైసీపీలోకి చేరికలు.



విడవలూరు మేజర్ న్యూస్.బుచ్చిరెడ్డిపాలెం నగర పంచాయతీ పరిధిలోని కట్టుబడిపాలెం గ్రామానికి చెందిన దాదాపు 30 టీడీపీ కుటుంబాలు ఆ పార్టీకి రాజీనామా చేసి సోమవారం వైసిపి అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి సమక్షంలో వైసీపీలో చేరారు విడవలూరు మండలం గాదేలదిన్నె గ్రామంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో కట్టుబడిపాలెం గ్రామానికి చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు వైసీపీలో చేరారు ఈ సందర్భంగా వైసీపీ అభ్యర్థి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు ఈ కార్యక్రమంలో బుచ్చిరెడ్డిపాలెం నాయకులు భరత్,మోహన్, శివకుమార్రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# 18వ వార్డ్ ప్రచారంలో వేమిరెడ్డి దంపతుల తనయుడు అర్జున్ రెడ్డి

కోవూరు (మేజర్ న్యూస్ )తల్లిదండ్రుల గెలుపే లక్ష్యంగా కోవూరు నియోజకవర్గంలోని కోవూరు మండలం, కోవూరు పంచాయితీ, కొత్తూరు హరిజన వాడలో అర్జున్ రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ప్రతి ఇంటికి తిరుగుతూ ఎన్నికలో ఎంపీగా పోటీచేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ని, కోవూరు నియోజకవర్గ ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి ని గెలిపించాలని అభ్యర్థించారు. చంద్రబాబు ప్రభుత్వంలో అమలుపరిచే సంక్షేమ పథకాలు వివరించి అముల్యమైన ఓటును సైకిల్ గుర్తుపై వేసి, వేయించి భారీ మెజార్టీ ఇవ్వాలని కోరారు. అనంతరం స్థానిక టిడిపి నాయకులు సాయి తేజా రెడ్డి, బాలకృష్ణ రెడ్డి, 144వ బూత్ కన్వీనర్ గురు మహేష్ గార్ల ఆధ్వర్యంలో 3 వాలంటీర్లు, పలువురు పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు.



పార్టీలో చేరిన వారికి ఎలాంటి ఇబందులు ఉన్నా అన్ని విధాలుగా ఆదుకుంటాం అని వారికి భరోసా కలిపించారు.

# వేమిరెడ్డి ప్రశాంతమ్మ అసత్య ఆరోపణలు చేయడం సరికాదు

బుచ్చిరెడ్డిపాలెం మేజర్ న్యూస్:-పంచేడు గ్రామంలో కోవూరు నియోజకవర్గ ఎన్డీఏ కూటమి అభ్యర్థి వేమిరెడ్డి ప్రశాంతమ్మ ఎన్నికల ప్రచారంలో తనపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదని గ్రామ వైసిపి నాయకులు తుమ్మల ప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఆయన బుచ్చిరెడ్డిపాలెంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆఫీసులో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి చేసిన ఆరోపణలపై స్పందించారు. మినరల్ వాటర్ ప్లాంట్ కి పెద్ద ఎత్తున నిధులు ఇచ్చామని క్యాన్ 30 రూపాయలకు మంచినీళ్లు అమ్ముతున్నట్లు తనపై ఆరోపణలు చేశారన్నారు. మినరల్ వాటర్ ప్లాంట్ కు వేమిరెడ్డి ఫౌండేషన్ తరపున కేవలం రెండు లక్షల రూపాయలు మాత్రమే ఇచ్చారని ప్లాంట్ కు సంబంధించి భవన నిర్మాణము కరెంటు ఇతర పరికరాలు మొత్తం తామే ఏర్పాటు చేసుకున్నామన్నారు. గ్రామానికి చెందిన ఓ నాయకుడు రాసిచ్చిన స్క్రిప్ట్ ను చదివి తమను విమర్శించడం సరికాదన్నారు. ఆంజనేయ స్వామి విగ్రహానికి సంబంధించి లక్ష రూపాయలు మాత్రమే ఇచ్చారని కొంత పని ప్రారంభించామని అయితే దానిని కూడా సదరు నాయకుడు అడ్డుకున్నారు అన్నారు. వేణుగోపాలస్వామి గుడి మరమ్మత్తుకు లక్ష రూపాయల ఇచ్చారని పేర్కొన్నారు. తాను ఎప్పుడు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి దగ్గరికి డబ్బు కోసం రాలేదని కేవలం అభిమానంతోనే వచ్చానన్నారు. ఆయన పుట్టినరోజు సందర్భంగా గత సంవత్సరం పలుచోట్ల చలివేంద్రాలు ఏర్పాటు చేసి చల్లని నీరు అందించానన్నారు. ఖర్చును సైతం



లెక్కచేయకుండా ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి తాగునీరు అందించానన్నారు. అంత అభిమానించే తనపై ఆరోపణలు చేయడం బాధించిందన్నారు. ఎన్ఎస్ఆర్ కాలనీలో ప్రహరీ గోడ నిర్మాణానికి లక్ష రూపాయలు మాత్రమే ఇచ్చారని రెండు లక్షల ఖర్చు అయిందన్నారు. తనకు ఎటువంటి ఎంపీ నిధులు అందలేదని కావాలంటే ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అడగాలని సూచించారు. ప్రచారం చేసుకోవడం తప్పుకాదని తనపై అసత్య ఆరోపణలు చేయడం సరి కాదన్నారు. సూరా శ్రీనివాసులు రెడ్డిపై ప్రసాద్ అనేక ఘటైన ఆరోపనలు చేశారు. ఈ కార్యక్రమంలో పంచేడు గ్రామానికి చెందిన మోరా హరి, ఎంపీటీసీ కొట్టు విజయ్,తువ్వర మనోహర్,గరుతోటి విజయ్,బీమతాటి కామేశ్వరరావు, తాళ్లకురు రాగయ్య తదితరులు ఉన్నారు.

# వైసిపినేతల ముమ్మర ఎన్నికల ప్రచారం



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని 1వవార్డుపరిధిలో సోమవారం వైసిపి నాయకులు ముమ్మరంగా పర్యటించి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. మున్సిపల్ జెసిఎస్ కన్వీనర్ డాక్టర్ చిల్లూరు ఆదిశేషయ్య, పట్టణ వైసిపి అధ్యక్షుడు అల్లారెడ్డి ఆనందరెడ్డి , మాజీ ఏఎంసి చైర్మెన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, వైసిపి యువనాయకుడు నోటి వినయ్‌కుమార్‌రెడ్డి తదితరులు వార్డుపరిధిలోని గ్రామాల్లో ఇంటింటికెళ్ళి వైసిపి కరపత్రాలను అందజేశారు. వైసిపి ఎంపి అభ్యర్థి వేణుంబాక విజయసాయిరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి విక్రమ్‌రెడ్డిలకు అందరూ ఓట్లేసి విజయం చేకూర్చాలని వారు కోరారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి అమలుచేసిన సంక్షేమపథకాలు, సంస్కరణలు, కొత్త వ్యవస్థల గురించి వారు వివరించారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు మొలబంటి రాజశేఖర్, దగ్గుమాటి శివకోటారెడ్డి, షేక్ మహబూబ్‌బాషా, వైసిపి నాయకులు యానాదిరెడ్డి, భాస్కరరెడ్డి, వెంకటసుబ్బారెడ్డి, సురేష్‌రెడ్డి, రమేష్‌రెడ్డి, బ్రహ్మనాయుడు, కొండా వెంకటేశ్వర్లు, వెంగళరెడ్డి, కిషోర్‌రెడ్డి, జమీర్, వెంకటేశ్వర్లు, పూసల వెంకటరమణయ్య, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రిజర్వేషన్లరద్దు వదంతుల్లో వాస్తవం లేదు -బిజెపి



**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** బిజెపి ప్రభుత్వం రిజర్వేషన్లను రద్దుచేస్తుందంటా కొందరు దుష్ప్రచారం చేస్తున్నారని, ఎవరూ నమ్మరాదని, ఇందులో వాస్తవం లేదని బిజెపి రాష్ట్ర అధికారప్రతినిధి కర్నాటి ఆంజనేయరెడ్డి పేర్కొన్నారు. సోమవారం స్తానిక రవితేజ కళ్యాణమండపంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆంజనేయరెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్రమోడీ కేవలం అభివృద్ధి, సంక్షేమం గురించి మాత్రమే మాట్లాడుతున్నారని, కానీ రిజర్వేషన్లు రద్దు చేస్తారంటూ కొందరు వదంతులు వ్యాపింపజేస్తున్నారని, రిజర్వేషన్లు రద్దుచేసే యోచనే ప్రభుత్వానికి లేదని, ఈ దుష్ప్రచారాలు నమ్మరాదని ఆయన ప్రజలను కోరారు. ఈసమావేశంలో బిజెపి జిల్లా ప్రధానకార్యదర్శి కాలం బుజ్జిరెడ్డి, సీనియర్ నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి, పట్టణ బిజెపి అధ్యక్షుడు కరటంపాటి సుధాకర్‌రెడ్డి, బిజెపి నాయకులు నలిశెట్టి జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

# కూటమి అభ్యర్థులను గెలిపించండి

**-సంక్షేమ ఫలాలు అందుకోండి**
**-మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం**
**-సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితం**
**ఇంటింట ప్రచారంలో బిజెపి టిడిపి జనసేన నేతలు.**



**సంగం( మేజర్ న్యూస్)** తెలుగుదేశం బిజెపి జనసేన కూటమి అభ్యర్థులను గెలిపించాలని కేంద్రంలో ప్రధానిగా నరేంద్ర మోడీ రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉంటేనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు కాకు విజయలక్ష్మిలు పేర్కొన్నారు సోమవారం సంఘంలోని బిట్టు- 2 వివర్స్ కాలనీలో విస్తృతంగా ఇంటింటా ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా కాకు. విజయలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా చూడాలంటే ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డి నెల్లూరు పార్లమెంటు టిడిపి అభ్యర్థిగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి లను గెలిపించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా చంద్రబాబు నాయుడు అందజేస్తామని ప్రజలకు వాగ్దానం చేశారన్నారు. చంద్రబాబు నాయుడు ప్రవేశపెట్టిన ఆరు సూత్రాల పథకాల కరపత్రాలను ఇంటింటికీ పంపిణీ చేసి విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. ఈ రాష్ట్రానికి మరిన్ని నిధులు కేంద్రం నుంచి వచ్చే ఆకాశం ఉందని అందుకే ఎన్ డి ఏ కూట మీ అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. సైకిల్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఇంటింట ప్రచారంలో ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఇంటింట ప్రచార కార్యక్రమంలో కోటు. కరుణాకర్ రెడ్డి,మెట్టుకూరు. వాసుదేవ రెడ్డి,టిడిపి బిజెపి జనసేన నేతలు కండిబోయిన శేషయ్య కొరిమెర్ల శ్రీనివాస్ చౌదరి గంగిశెట్టి సత్యనారాయణ బండి మోహన్ ఎన్న శ్రీనివాసన్ రెడ్డి కంటాభత్తిన శ్రీధర్ రెడ్డి కూటమి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిలో చేరిన సిరివెళ్ల ముస్లింలు

**మర్రిపాడు మేజర్ న్యూస్:** మర్రిపాడు మండలంలోని పొంగూరు గ్రామంలో ఆత్మకూరు టిడిపి అభ్యర్థి ఆనం రామనారాయణరెడ్డి నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో భాగంగా అనంతసాగరం మండలంకు సంబంధించి మాజీ సర్పంచ్ వనిపెంట రమణారెడ్డి ఆధ్వర్యంలో సిరివెళ్ల గ్రామానికి చెందిన 30 కుటుంబాలకు సంబంధించిన ముస్లిం సోదరులు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. అలాగే ఆమని సిరివెళ్ల పంచాయతీ ఉప సర్పంచ్ రాధమ్మ పల్లిపాడు గ్రామంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వీరందర్నీ ఆనం రామనారాయణరెడ్డి పార్టీ కండువాలను కప్పి సగర్వంగా ఆహ్వానించారు. వీరందరూ టిడిపి బలోపేతానికి కృషి చేస్తామని రామ నారాయణరెడ్డికి హామీ ఇచ్చారు.

## దర్గాలో మినరల్ వాటర్ ప్లాంట్ ప్రారంభం



**అనుమసముద్రంపేట మేజర్ న్యూస్** మండల కేంద్రమైన ఏఎస్ పేట లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ హజరత్ ఖాజా నాయబ్ రసూల్ వారి దర్గా ఆవరణలో మినరల్ వాటర్ ప్లాంట్ ను వక్ఫ్ బోర్డ్ దర్గా ఈవో మహమ్మద్ హుస్సేన్ సోమవారం ప్రారంభించారు ఈ మేరకు రిబ్బన్ కట్ చేసి వాటర్ ప్లాంట్ ను ప్రారంభించి భక్తులకు నీటిని అందజేశారు ఈ సందర్భంగా ఈవో హుస్సేన్ మాట్లాడుతూ నాసిక్ కు చెందిన సయ్యద్ షమీం భాను అనే భక్తురాలు మినరల్ వాటర్ ప్లాంట్ పున నిర్మాణం కోసం లక్ష 70 వేల రూపాయలను అందజేయడం జరిగిందని తెలిపారు భక్తుల సౌకర్యార్థంగా ఉచితంగా మినరల్ వాటర్ ను అందజేయడం జరుగుతుందని తెలిపారు

# ఆనం కు ఓటు వేద్దాం... అభివృద్ధికి తోడ్పడుదాం-మునగపాటి సునీత



**అనంతసాగరం (మేజర్ న్యూస్)** ఆత్మకూరు నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి ఆనం రామనారాయణ రెడ్డికి ఓటు వేసి అభివృద్ధికి తోడ్పాటును అందిద్దాం అని మండల పార్టీ అధ్యక్షురాలు మునగపాటి సునీత అన్నారు. సోమవారం మండలంలోని శంకరనగరం గ్రామంలో ఆమె ఎన్నికల ప్రచారం నిర్వహించారు.మాజీ మండలాధ్యక్షుడు మునగపాటి సుబ్బరాజు, సీనియర్ నాయకులు కొమ్మి తిరుపతి నాయుడు, మాజీ సర్పంచ్ బండెల నరసింహులు, మునగపాటి ప్రదీప్,ఇర్ల మాల్యాద్రి, కార్తీక్, ఉప్పు కుమార రాజా, వేముల బాలయ్య, కోనంగి ప్రమీల, కుమార్, శ్రీధర్, హరిబాబు, దండ గిరి అనిల్, రాజేంద్ర, తమ్మిశెట్టి చంద్రబాబు, లక్ష్మమ్మ, వేముల శ్రీనివాసులు, నాప నాగరాజు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# ఆత్మకూరు నియోజకవర్గం

## రెండు విడాలుగా పెన్షన్లపంపిణీ -కమీషనర్

**ఆత్మకూరు,మేజర్‌న్యూస్:** ఎన్నికల నిబంధనలమేరకు మేనెలకు సంబంధించిన సామాజికభద్రతా పెన్షన్లు రెండు క్యాటగిరిలుగా అమలుచేస్తామని ఆత్మకూరు మున్సిపల్ కమీషనర్ షేక్ ఫజులుల్లా పేర్కొన్నారు. డిబిటి సిస్టం ద్వారా లబ్దిదారుల ఆధార్‌కార్డుకు అనుసంధానమైన బ్యాంకు ఖాతాల్లో పెన్షన్ నగ్దు జమచేయడం తొలి విధానమని ఆయన పేర్కొన్నారు. వికలాంగ్నులు, అనారోగ్యం మంచంలో ఉన్నవారు, వీల్‌చైర్స్‌కు పరిమితమైనవారు, సైనికసంక్షేమ పెన్షన్లు పొందుతున్నవారు తదితరులకు సచివాలయ సిబ్బందిద్వారా వారి ఇళ్ళవద్దనే పెన్షన్లు పంపిణీ చేస్తారని కమీషనర్ పేర్కొన్నారు. సాంయిశింతీయి యవసొమ్ఖుఖుశ్రీ 1వతేదీన పెన్షన్ నగ్దు జమకానివారికి 3,4తేదీల్లో వారి ఇంటివద్దకే పెన్షన్ అందజేస్తారన్నారు. ఒకటికంటే ఎక్కువ బ్యాంకు ఖాతాలున్నవారు ఏఖాతాలో నగ్దు జమచేయబడిందో సచివాలయంలోని వెల్ఫేర్‌స్కెటరి తెలియజేస్తారన్నారు. లబ్దిదారులు ఎవరూ సచివాలయాలవద్దకుకానీ, ప్రభుత్వ కార్యాలయాల వద్దకు కానీ వెళ్ళాల్సిన అవసరం లేదని, 1వతేదీ బ్యాంకు సెలవు అయినందున 2వతేదీన పెన్షన్ లబ్దిదారులు తమ నగ్దును ఖాతాలనుండి డ్రా చేసుకోవచ్చని కమీషనర్ వివరించారు. బ్యాంకుల్లో నగ్దు డ్రాచేసుకునేవారికోసం సచివాలయ సిబ్బందిని, మెప్మా సిబ్బందిని బ్యాంకుల వద్ద ఉండేలా కేటాయించామని కమీషనర్ ఫజులుల్లా పేర్కొన్నారు.

## ఆత్మకూరు బరిలో 13 మంది అభ్యర్థులు

**ఆత్మకూరు, మేజర్ న్యూస్ :** ఆత్మకూరు అసెంబ్లీ ఎన్నికల బరిలో 13మంది అభ్యర్థులు నిలిచారు. మొత్తం 15మంది అభ్యర్థులు 27 సెట్లు నామినేషన్లు వేయగా ఇద్దరి నామినేషన్లు పరిశీలనలో తిరస్కరించారు. ఎవరూ ఉప సంహారించుకోలేదు. దాంతో 13 మంది రంగంలో నిలువగా సోమవారం వారికి ఎన్నికల రిటర్నింగ్ అధికారిణి కె. మధులత గుర్తులు కేటాయించారు.

1. ఆనం రామనారాయణ రెడ్డి, తెలుగుదేశం, సైకిల్. 2. చేవూరు శ్రీధర్ రెడ్డి, కాంగ్రెస్, హస్తం. 3. తోగతారీ కేష్ణ, బహుజన సమాజ్ పార్టీ, ఏనుగు. 4. మేకపాటి విక్రమ్ రెడ్డి, వై ఎస్ ఆర్ కాంగ్రెస్, సీలింగ్ ఫాన్. 5. నెల్లూరు కృష్ణా రెడ్డి, యుగ తులసి పార్టీ , రోడ్ రోలర్. 6. బెల్లంకొండ వెంకటేష్, విశ్వజనపార్టీ, బకెట్. 7. బొడ్డు రాజేశ్వరి, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా, ఫ్లూట్. 8. నాగసాయి రామ నారాయణ రెడ్డి, జాతీయ జనసేన, పెన్ స్టాండ్. 9. రామిశెట్టి వెంకటేశ్వర్లు, సమాజ్వాది పార్టీ, సైకిల్ పంప్. 10. సయ్యద్ షుక్కుర్, ఇండియన్ యూనియన్ ముస్లిం లీగ్, నిచ్చెన 11. గంగినేని శ్రీనివాసులు, ఇండిపెండెంట్, బ్యాట్. 12. నాగేళ్ల వెంకట భాను ప్రకాష్, ఇండిపెండెంట్, లాప్ టాప్. 13.ధనిరెడ్డి రామ నారాయణరెడ్డి, ఇండిపెండెంట్,గ్లాస్ టంబలర్.

## సంక్షేమ పథకాలు అందాలంటే వైసీపీకి ఓటు వేయాలి. గానపంట ఓబుల్ రెడ్డి



**ఉదయగిరి మేజర్ న్యూస్** జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఉదయ నియోజకవర్గ వైసిపి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ఫ్యాన్ గుర్తుపై ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ సోమవారం మండల కన్వీనర్ గానుగపెంట ఓబుల్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని ఆర్లపడియ కొండాయపాలెం పంచాయతీల్లో వైసిపి ఇంటింటి ప్రచారం జోరందుకుంది లో ప్రచారం నిర్వహించారు ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కరపత్రాలు పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో ఎంపీ అభ్యర్థి విజయ్ సాయి రెడ్డిని ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి కి ఫ్యాన్ గుర్తు పై రెండు ఓట్లు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని వారు కోరారు ఈ కార్యక్రమంలో గానపెంట శ్రీనివాసులు రెడ్డి వెంకటమ్మ చిన్నబాల శివమణి మహేష్ మూలే వినయ్ కుమార్ రెడ్డి తిరుపతిరెడ్డి వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉదయగిరి నియోజకవర్గం

## జనం జనం ప్రభంజనం -చిరంజీవి రెడ్డి

## తెలుగుదేశం లో చేరిక

## చిరంజీవి రెడ్డి భారీ బైక్ ర్యాలీ

## పచ్చ జెండాలతో నిండిన కాకర్ల కార్యాలయం



**వింజమూరు మేజర్ న్యూస్**రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి నారా లోకేష్ సమక్షంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు అందులో భాగంగా సోమవారం తన స్వగ్రామమైన కలిగిరి మండలం అనంతపురం నుండి సుమారు 1000 బైకులతో భారీ ర్యాలీ నిర్వహించుకుంటూ బొమ్మరాజు చెరువు సమీపంలోని కాకర్ల ట్రస్ట్ కార్యాలయానికి చేరుకున్నారు కాకర్ల కార్యాలయం పచ్చజెండాలతో నిండిపోయింది కార్యాలయం అంతా జనప్రభంజనం గా మారింది ఎటు చూసినా జనమే ఎటువైపు చూసినా పసుపు మయమే ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నెల్లూరు ఎంపీ ఉమ్మడి అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి హాజరయ్యారు ఈ సందర్భంగా చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ ఉదయగిరి నియోజక వర్గం నెల్లూరు పార్లమెంటు అభ్యర్థులుగా ఇద్దరు సేవా తత్పరులు నిస్వార్ధ పరులు పోటీ చేయుచున్నందున మన నియోజకవర్గ అభివృద్ధికి ఎంతైనా వీరిద్దరూ అవసరమని భావించానని అందుకే తెలుగుదేశం లో చేరాలని నిర్ణయించుకున్నానని తెలిపారు తన సొంత నిధులు హెచ్చించి ప్రతి గ్రామానికి త్రాగునీటిన అందించిన మహా వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి అని అలాంటి వ్యక్తి మన జిల్లా అభివృద్ధికి కాకర్ల సురేష్ లాంటి యువకుడు నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడగలరని నమ్మకంతో పార్టీలో చేరానని తెలిపారు వైసీపీ అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి మొన్నటి వరకు ఎవరికీ తెలియదని ఇప్పటికి ఇప్పుడు పోటీకి వచ్చారన్నారు సురేష్ గత రెండు సంవత్సరాలుగా తన సొంత నిధులను ఖర్చు చేస్తూ ప్రజలకు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని అలాంటి వ్యక్తి ఎమ్మెల్యేగా ఉండాలన్నారు అదేవిధంగా నిరంతరం ప్రజల కోసం తపించే వ్యక్తి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని ఎంపీగా గెలిపించుకోవాలన్నారు అలాగే మేకపాటి శాంతి కుమారి మాట్లాడుతూ మన రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఉండాలని అప్పుడే రాష్ట్ర అభివృద్ధి జరుగుతుందని తెలిపారు అనంతరం నియోజకవర్గంలోనే 8 మండలాల నుండి అనేకమంది నాయకులు కార్యకర్తలు వైసీపీని వీడి కాకర్ల సురేష్ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మెట్టుకూరు చిరంజీవి రెడ్డి ల సమక్షంలో తెలుగుదేశంలో చేరారు వారందరిని సాదరంగా ఆహ్వానించి తెలుగుదేశం కండువాలు కప్పి పార్టీలోకి చేర్చుకున్నారు చివరగా వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మన జిల్లా అభివృద్ధి కోసం బడుగు బలహీన వర్గాల ప్రజల కోసం నిరంతర తపన పడుతూ వారి బాగోగులే ధ్యేయంగా పనిచేస్తున్న నన్ను ఎంపీగా కాకర్ల సురేష్ ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో కాకర్ల ప్రమీల కాకర్ల సురేఖ మెట్టుకూరి శిరీష మెట్టుకూరి పాపమ్మ చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి మన్నేటి వెంకటరెడ్డి ఎస్ మహేష్ రెడ్డి స్థానిక మండల కన్వీనర్ గొంగడి రఘునాథరెడ్డి కలిగిరి మండల కన్వీనర్ బిజ్జమ్ కృష్ణారెడ్డి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాల కన్వీనర్లు మండల ఇన్చార్జిలు సర్పంచులు నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో హాజరయ్యారు

# అడవికి రాజు ఒక్కడే రాష్ట్రానికి సీఎం జగనన్న ఒక్కడే

**-ముస్లిం ప్రయోజనాలు కాపాడేది ఒక్క వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ**
**-యూనిఫాం సివిల్ కోడ్ బిల్లుపై టీడీపీ వైఖరి స్పష్టం చేయాలి**
**రాజగోపాల్ రెడ్డి,అభినవ్ రెడ్డి,జబర్దస్త్ రియాజ్, బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి వైసీపీ ముఖ్య నేతలు**



**వరికుంటపాడు మేజర్ న్యూస్** ముస్లిం మైనార్టీల ప్రయోజనాలు కాపాడేది జగన్మోహన్ రెడ్డి సారధ్యంలోని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని నెల్లూరు వైఎస్సార్సీపీ ఎంపీ అభ్యర్థి విజయసాయి రెడ్డి అన్నారు. ఈ ఎన్నికల ప్రచారానికి నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థి విజయసాయిరెడ్డి, ఉదయగిరి నియోజకవర్గం అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి నియోజకవర్గ పరిశీలికుడు బొమ్మిరెడ్డి రాఘవేంద్ర రెడ్డి, అభినవ రెడ్డి, జబర్దస్త్ రియాజ్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు ముందుగా జడదేవి నుండి తిమ్మారెడ్డిపల్లి వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు వరికుంటపాడు లో వైఎస్ఆర్సిపి పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు అనంతరం తిమ్మారెడ్డిపల్లి సెంటర్లో గజమాలతో ఘన స్వాగతం పలుకుతూ నినాదాలతో హొరెత్తించారు ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి మాట్లాడుతూ గత 5 సంవత్సరాల లో ఒక్క వరికుంటపాడు మండలం లో 147 కోట్లతో అభివృద్ధి సంక్షేమ పాలన ద్వారా అందించిన ఘనత మన సిఎం జగనన్ని అన్నారు చంద్రబాబు తప్పుడు హామీలతో ప్రజలను మోసం చేశాడని, ఇచ్చిన హామీలు నెరవేర్చని ఆ పార్టీకి బుద్ధి చెప్పాలని అన్నారు. ఇచ్చిన హామీలు నెరవేర్చి అన్ని వర్గాలకు ప్రయోజనం చేకూర్చిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డికి మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవాలని కోరారు ఉదయగిరి అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ఢిల్లికీ ఆంధ్రాకు అనుసాంధనకర్తగా ఉన్న విజయసాయిరెడ్డి గారిని గెలిపించుకోవాలని ప్రజలను కోరారు మీ ఉత్సాహం చూస్తుంటే వరికుంటపాడు మండలం లో 10 వేల మెజార్టీ ఖాయం అనిపిస్తుంది ఇంతటి మండుటెండలో మీరు చూపిన ప్రేమాభిమానాలు నా జీవితము లో మర్చిపోలేనని అన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ మండలపు తిరుపతి నాయుడు, ఉదయగిరి మాజీ మార్కెట్ చైర్మన్ షేక్ అలీ అహ్మద్, జిల్లా ఎగ్జిక్యూటివ్ నెంబర్ మాగంటి శ్రీనివాసులు, వైఎస్ఆర్సిపి నాయకులు బొల్లా మురళి, కుందూరు సతీష్ చౌదరి, కోమడిగుంట్ల శివ,వేముల సుధాకర్, అంబటి రాజేష్ యాదవ్ టీ కొండారెడ్డిపల్లి యువ నాయకులు యర్రగుటి చెంచు రెడ్డి, అడుసుమల్లి సిసింద్రీ,చిందే భాస్కర్, మారం రెడ్డి శివారెడ్డి కార్యకర్తలు అభిమానులు భారీ సంఖ్యలో పాల్గొని ఎన్నికల ప్రచారం విజయవంతం చేశారు

## ఫ్యాన్ గుర్తుకు ఓటెయ్యండి రాజన్నను గెలిపించండి



**వింజమూరు మేజర్ న్యూస్** ఫ్యాన్ గుర్తుకు ఓటేసి రాజన్నను గెలిపించాలని ఉదయగిరి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి సతీమణి శ్రీదేవమ్మా ఓటర్లను అభ్యర్థించారు సోమవారం షేక్ తాడిచెట్ల కాలేశా మద్దూరు చిన్ని కృష్ణారెడ్డి సూరం వినోద్ రెడ్డి ల ఆధ్వర్యంలో స్థానిక సుజాతనగర్ కాలనీలో ఇంటింటి ప్రచారం చేశారు ప్రస్తుతం రాష్ట్రంలో అమలవుతున్న సంక్షేమ పథకాలు పూర్తిస్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావాలన్నారు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం తపన పడుతున్న వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మేం నెల 13వ తేదీన జరిగే ఎన్నికలలో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు ఈ కార్యక్రమంలో గణపం రమేష్ రెడ్డి భోజనపు గోపి నీచు బాలయ్య సాంబయ్య కందుల లక్ష్మయ్య కాలనీవాసులు అధిక సంఖ్యలో మహిళలు ఉన్నారు

## జలదంకి అభివృద్ధి కోసం మామయ్యని ఆశీర్వదించండి

## జలదంకి లో ప్రచారం నిర్వహించిన మేకపాటి శ్రీయా రెడ్డి



**జలదంకి ఏప్రిల్ 29 మేజర్ న్యూస్ :-** జలదంకి మండల అభివృద్ధి కోసం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మేకపాటి రాజ గోపాల్ రెడ్డి ని మీరందరూ ఆశీర్వదించండి అంటూ ఇంటింటికి తిరుగుతూ ఆయన కోడలు మేకపాటి శ్రీయా రెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. సోమవారం మండల కేంద్రమైన జలదంకి లో ఇంటింట ప్రచారంలో పాల్గొని ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి, మండల సచివాలయాల కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ,ఇస్కా మదన్ మోహన్ రెడ్డి,జిల్లా సెక్రెటరీ సయ్యద్ ఖాజా రహంతుల్లా, సురే శేషారెడ్డి, వాకా శ్రీనివాసులు రెడ్డి, గుణ్ణంరెడ్డి కృష్ణారెడ్డి, దండ పవన్ కుమార్ రెడ్డి,, మద్దూరి శ్రీనివాసులు యాదవ్, కమతం కోటేశ్వరరావు యాదవ్, పులిమి మాల్యాద్రి రెడ్డి, నేలపాటి మహేంద్ర, అతిన శ్రీను యాదవ్,పులివెందుల రామయ్య, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మే డే స్ఫూర్తితో కార్మిక హక్కులను కాపాడుకుందాం..

## సిపిఎం నాయకులు రావి మాల్యాద్రి



**జలదంకి, ఏప్రిల్ 29 మేజర్ న్యూస్** మే డే స్ఫూర్తితో కార్మిక రక్షణ కోసం కార్మికులు పోరాడాలని సిపిఎం నాయకులు రావి మాల్యాద్రి పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక సురే చెంచు రెడ్డి భవన్ సిపిఎం కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రావి మాల్యాద్రి మాట్లాడుతూ జలదింకి లోని స్థానిక ఆర్టీసీ బస్టాండ్ సెంటర్లో మే డే జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరుగుతుందని ఈ కార్యక్రమంలో అందరూ పాల్గొనాలని కోరారు. దీని ద్వారా కార్మికులు బానిసలుగా మారే ప్రమాదం ఉందని తెలిపారు.

## చంద్రబాబు క్రూరుడు, నేర చరిత్ర కలిగిన వ్యక్తి.

## విజయసాయిరెడ్డి



**ఉదయగిరి మేజర్ న్యూస్ ( దుత్తలూరు).** చంద్రబాబు నాయుడు నేర చరిత్ర కలిగిన క్రూరమైన వ్యక్తిని నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేలంపాక విజయసాయిరెడ్డి పేర్కొన్నారు సోమవారం దుత్తలూరు లో జరిగిన ఎన్నికల ప్రచారం రోడ్ షోలో ఆయన మాట్లాడుతూ ఉదయగిరి నియోజకవర్గం దుత్తలూరు లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాలరెడ్డి, బీదా మస్తాన్ రావు తదితరులు పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజయ సాయి రెడ్డి చంద్రబాబుపై సంచలన వ్యాఖ్యలు చేశారుముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డినిని భౌతికంగా లేకుండా చెయ్యాలని చంద్రబాబు ఎప్పటి నుంచో కుట్ర చేస్తున్నారన్నారు. చంద్రబాబు ఒక విషయం చెప్పారు. జగన్ నుంచి ఇక్కడినుంచి లేపేస్తే ఏం చేసుకుంటాడని చంద్రబాబు ప్రశ్నించారుచంద్రబాబులో మానవత్వం లేదు. మనిషి కాదు. ఒక క్రూరుడు ఒక మృగం లాంటివాడు అన్నారుగతంలో తల్లి తండ్రిని విస్మరించి వారికి తిండి కూడా పెట్టకుండా చంద్రబాబు అన్యాయం చేశారన్నారు. జగన్ కు ఏ ఆపద జరిగినా ఈ భూ ప్రపంచంలో చంద్రబాబు ఉండడానికి అనర్హుడుఅన్నారు ప్రజలు ఉరితీస్తారని పేర్కొన్నారు. ప్రజలుచంద్రబాబు నేర ప్రవృత్తిని అర్థం చేసుకోవాలని గుర్తు చేశారు. గతంలో కాపుల ఆరాధ్య నాయకుడు వంగవీటి రంగాను హత్య చేయించారుఐ. ఏ. ఎస్. అధికారి రాఘవేంద్ర రావు.,చెరుకూరి నారాయణ రెడ్డి లను హత్య చేయించిన వ్యక్తి చంద్రబాబే నన్నారుకారంచేడులో దళితులను ఊచ కోతకోయించినవ్యక్తిచంద్రబాబు కాదా అని ప్రశ్నించారు. నేర ప్రవృత్తి కలిగిన చంద్రబాబు 14 ఏళ్ల పాటు ముఖ్యమంత్రిగా పనిచేశారు మళ్లీ మరోసారి ముఖ్యమంత్రి కావాలనుకుంటున్నారుఇలాంటి వ్యక్తికి ఓటు వేస్తారా అని ప్రశ్నిస్తున్నాన్నారు జగన్ ఇచ్చిన హామీల్లో 99 శాతాన్ని అమలు చేశారుగతంలో కంటే మరింత మెరుగైన పాలనను వచ్చే ఐదేళ్లలో జగన్ అందిస్తారురాష్ట్రంలో 87 శాతం మంది ఏదో ఒక పథకం కింద లబ్ది పొందారుఅగ్రవర్ణాల్లోని పేదలకు కూడా మేలు చేశాం. చంద్రబాబు లాగా హంతకులు నేర ప్రవృత్తి కలిగిన వాళ్ళం కాదుఆయనకు వక్రబుద్ధి ఉంది. నిరుపేదలు సంతోషంగా ఉంటే చంద్రబాబు చూడలేరన్నారు. చంద్రబాబుకు ఒక హెచ్చరిక చేస్తున్నా. జగన్ కు ఏ ఆపద వచ్చినా చంద్రబాబుకు పుట్టగతులు ఉండవుచట్ట ప్రకారం కోర్టులు ఉరితీస్తాయికులాలలు. మతాలకు అతీతంగా అందరికీ సమన్యాయం చేస్తాం. ఏకాభిప్రాయం లేకుండా బిల్లులు తీసుకుని వస్తే వ్యతిరేకిస్తాంఅన్నారు. మే 13న జరిగే ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని ఎంపీ అభ్యర్థిగా నన్ను గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ దొంతు రెడ్డి వాసుదేవ రెడ్డి వైయస్సార్సిపి యువ నాయకులు మేకపాటి అభినవ్ రెడ్డి దొంతు రెడ్డి నరసింహారెడ్డి అలీ అహ్మద్ ఎంపీటీసీ వెంకటేశ్వర్లు జడ్పిటిసి మాలకొండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# కావలి నియోజకవర్గం

## వైసీపీ నీ వీడి 15 కుటుంబాలు టీడీపీ లో చేరిక.



**బోగోలు మేజర్ న్యూస్:–**బోగోలు మండలం ఏనుగులబావి పంచాయతీ కి చెందిన 15 కుటుంబాలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. బొడుగు వెంకయ్య, దేవరకొండ పెనుగొండయ్య ఆధ్వర్యంలో కావలి టీడీపీ కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో పాలకీర్తి సీనయ్య, మొగిలి వెంకటయ్య, పాలకీర్తి ఏడుకొండలు, దేవరకొండ పెనుగొండయ్య, మొగిలి విశాఖ, దేవరకొండ సాయి, కట్ట వెంకటేశ్వర్లు, పేరం కొండలరావు, దేవరకొండ బ్రహ్మయ్య, తిరువీధుల మహేష్, దేవరకొండ చిన పెనుగొండయ్య, దేవరకొండ రవి, పేరం కొండయ్య, పాలకీర్తి వెంకయ్య, పెసల వెంకటేశ్వరరావు, తదితరులు వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు. వీరికి బోగోలు మండల ఎన్నికల పరిశీలకులు దగుమాటి వేణుగోపాల్ రెడ్డి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి తెలుగుదేశం పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలో సముచిత స్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. బోగోలు మండలంలో వైసీపీ ని వీడుతున్న వారి సంఖ్య రోజు రోజుకు పెరుగుతుందని. కావలి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే కావ్య కృష్ణారెడ్డి తోనే సాధ్యమని అందుకే తాముటీడీపీ పార్టీలో చేరినట్లు తెలిపారు.


## పసుపులేటి చెంతకు వైసిపి మద్దతుదారులు.

### కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సుధాకర్.



**బోగోలు మేజర్ న్యూస్:–**కావలి నియోజకవర్గ స్వతంత్ర అభ్యర్థి పసుపులేటి సుధాకర్ దూసుకు వెళ్తున్నారు. ఇప్పటికే అధికార వైసీపీ, ప్రతిపక్ష టీడీపీల నుంచి భారీ ఎత్తున నేతలు, కార్యకర్తలు, పార్టీల మద్దతుదారులు పసుపులేటికీ జై కొడుతున్నారు. తాజాగా సోమవారం బోగోలు మండలం కోవూరు పల్లి పంచాయతీకి అంబేద్కర్ నగర్ కి చెందిన 100 కుటుంబాలు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి పసుపులేటి సుధాకర్ కు మద్దతు పలికారు. వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు సుధాకర్. స్వచ్ఛందంగా ముందుకు వచ్చి తనకు మద్దతు పలుకుతున్న ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు చెప్పారు. ప్రజల పక్షాన తాను పోటీ చేస్తున్నానని, కచ్చితంగా ఎన్నికల్లో భారీ మెజారిటీతో గెలిచి కావలి నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేసుకుంటామని ప్రకటించారు పసుపులేటి సుధాకర్.

## కావలి సబ్ జైలులో న్యాయ విజ్ఞాన సదస్సఏర్పాటు.



**కావలి మేజర్ న్యూస్:** కావలి సబ్ జైల్లో సోమవారం సీనియర్ సివిల్ జడ్జి ఆదేశాల మేరకు లోకదాల లీగల్ ఎయిడెడ్ మెంబర్ ఐ సాయి ప్రసాద్ న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీనియర్ సివిల్ జడ్జ్ శోభ పాల్గొన్నారు. న్యాయ విజ్ఞాన సదస్సులో ముఖ్య అతిథిగా హాజరై ఇక్కడ ఉన్న రిమాండ్ అనుభవిస్తున్న రీజనర్స్ తో కొన్ని చట్టాలను వివరించారు. అలాగే సమాజంలో చెడు ప్రభావాలను విడిచి మంచి గా మెలగాలి, మార్పు రావాలని, ప్రభుత్వం వారు అందిస్తున్న ఉపాధి అవకాశాలు వినియోగించుకొని గౌరవం గా సమాజంలో జీవించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో లీగల్ ఎయిడ్ మెంబర్ ఐ.సాయి ప్రసాద్, న్యాయ వాదులు కె.చంద్రశేఖర్ రెడ్డి, ఆర్.సాయి క్రిష్ట జైలు సూపరింటెండెంట్ చిన సుబ్బయ్య , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 35 వార్డు నుండి 150 పైగా కుటుంబాలు వైసీపీ నుండి టిడిపిలో చేరికలు.

### వారిని ప్రేమతో ఆహ్వానించిన టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర.



**కావలి మేజర్ న్యూస్:** కావలి నియోజకవర్గం లో రోజురోజుకీ టిడిపి ఇటు ప్రచారంలోనూ అటు ప్రజా బలములోనూ పుంజుకుంటుంది 35 వార్డులో 150 వైసీపీ కుటుంబాలు తెలుగుదేశం పార్టీలో చేరాయి 35వ వార్డు నాయకులు బండ్ల తిరుపతి గౌడ్ ఆధ్వర్యంలో డాకా శ్రీనివాస్ రెడ్డి, మొద్దులూరి కొండయ్య, పర్యవేక్షణలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. 150 కుటుంబాలు వైసీపీనివిడి తెలుగుదేశం పార్టీలో ఎన్డీఏ కూటమి కావలి నియోజకవర్గం అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి బీద రవిచంద్ర వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించారు. వైసీపీలో నుండి టిడిపిలోకి భారీ చేరికలతో 35వ వార్డులో వైసిపి దాదాపు ఖాళీ అయిందని చెప్పవచ్చు, అనంతరం వారు మాట్లాడుతూ, ప్రజా వ్యతిరేక పాలన నిర్వహిస్తున్న ప్రస్తుత ప్రభుత్వం విసిగి చెందిన టీడీపీ పార్టీలో చేరినట్లు, చంద్రబాబు నాయుడుతోనే ప్రజా పరిపాలన సాధ్యమని సంక్షేమ పథకాలు ఆయనవల్లే సాధ్యమవుతాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు ప్రజలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## దుగ్గిశెట్టి హేమలత ఆధ్వర్యంలో మజ్జిగ మంచినీరు, పంపిణీ.



**కావలి మేజర్ న్యూస్:**కావలి పట్టణంలో ఒంగోలు బస్టాండ్ వద్ద వామ్ కావలి మహిళావిభాగ్ చలివేంద్రం వద్ద నెల్లూరు వాస్తవ్యులు దుగ్గిశెట్టి హేమలత అన్న అయిన రాజా శ్రీనివాసరావు, సుధామణి దంపతుల సహకారంతో చల్లని మజ్జిగ, మంచినీరు పంపిణి చేశారు. చలివేంద్రం కొరకు రాజా శ్రీనివాసరావు మహిళా విభాగ్ వాళ్ళకు నెల్లూరు నుండి కొత్త షామియానా, బల్ల, టేబుల్ క్లాత్స్, చైర్స్,బ్యాక్ డ్రాప్ క్లాత్, కార్పెట్, మగ్స్ ఉచితంగా బహుకరించడం జరిగింది.

వారి కుటుంబ సభ్యులకు ధన్యవాదములు మరియు భగవంతుని ఆశీస్సులు, దాహం తీర్చుకున్నవారి దీవెనలుతో పాటు వామ్ మహిళా విభాగ్ ఆడపడుచుల ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము, ఈ కార్యక్రమం లో వామ్ సభ్యులు, దుగ్గిశెట్టి హేమలత, అనుమాలశెట్టి కామాక్షి, అమరా కామాక్షి, నేరెళ్ల సుధారాణి, బి. శ్రీలక్ష్మి,పి.జ్వాలా కుమారి, మరియు వాసవి సభ్యులు మట్టా రజినీ,పబ్బిశెట్టి కళ్యాణి,. ఉమావాణి, శ్రీలేఖ, సులోచన,మట్టా పార్వతి, పి.నిరూప ,ఈశ్వరి,పాదర్తి నాగరాజు, చెన్న కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

## ఇండిపెండెంట్ అభ్యర్థికి గ్లాస్ గుర్తు కేటాయింపు.

### హర్షం వ్యక్తం చేసిన పసుపులేటి సుధాకర్.



కావలి మేజర్ న్యూస్: కావలి పట్టణంలో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయుచున్న పిఎస్ఆర్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు పసుపులేటి సుధాకర్ కావలి నియోజకవర్గం నుంచి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేయుచున్నారు. వీరి కి ప్రభుత్వం గ్లాస్ గుర్తును కేటాయించడం జరిగింది. పాత్రికేయల సమావేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసి అనంతరం పసుపులేటి సుధాకర్ మాట్లాడుతూ, కావలి నియోజకవర్గంలో గతంలో నేను పోటీ చేసిన గ్లాస్ గుర్తు నాకు రావడం కేటాయించడం ఎంతో సంతోషంగా ఉందని ఎక్కడ పోగొట్టుకున్నామో అక్కడనే గెలుచుకోవాలని తన అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. అలాగే ప్రస్తుత అధికార పక్షం, ప్రతిపక్షం కలిసి ఆడుతున్న గ్రామాలకు తెరతీసే రోజు దగ్గరలో ఉందని ఇద్దరు కలిసి నన్ను ఏదో చేయాలని నన్ను గెలకాలని ప్రయత్నిస్తే తాట తీస్తానని ఆయన ఈ సందర్భంగా ఒక మాస్ వార్నింగ్ ని పంపించారు. కావలిని అభివృద్ధి చేయాలంటే స్వతంత్ర అభ్యర్థి అయిన నన్ను అత్యధిక కోట్ల మెజార్టీతో కావలి నియోజకవర్గం ప్రజలు గెలిపించాలని నియోజకవర్గాన్ని అభివృద్ధి చేయాలన్న, యువతుకు ఉద్యోగం కావాలన్నా నన్ను ఆశీర్వదించమని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో పి ఎస్ ఆర్ ట్రస్ట్ పట్టణ అధ్యక్షులు పంగా వెంగల్రెడ్డి, సాంసంగ్, కోటా వెంకట్, పి ఎస్ ఆర్ ట్రస్ట్ టీమ్, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

## అధికారంలోకి రాగానే 6 గ్యారంటీలు అమలు-కాకర్ల సురేష్



**సీతారామపురం మేజర్ న్యూస్**అధికారంలోకి రాగానే తెలుగుదేశం ఎన్నికల హామీలైన ఆరు గ్యారెంటీ పథకాలను తక్షణమే అమలు చేస్తామని ఉదయగిరి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ తెలిపారు. సోమవారం నాడు సీతారామపురం బస్టాండ్ సెంటర్ లో జరిగిన ఎన్నికల సమర శంఖారావం ర్యాలీలో ఆయన మాట్లాడుతూ జూలై ఒకటో తారీఖున పెన్షన్ తీసుకుంటున్న ప్రతి ఒక్కరికి మూడు నెలలకు ఒక్కో వేయి చొప్పున మొత్తం కలిపి 7,000 ఇంటికి వచ్చే అందించడం జరుగుతుందని తెలిపారు. 18 సంవత్సరాల నిండి న ప్రతి ఇంటి ఆడపడుచు కి 1500 రూపాయలు జూన్ ఒకటో తారీకు నుంచి అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సంవత్సరానికి ఉచితంగా 3 సిలిండర్లు , చదువుకుంటున్న ప్రతి బిడ్డకు 15 వేల రూపాయలు నగదు, రైతు భరోసా కింద ఇరవై వేల రూపాయల నగదు, నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, ప్రతి మండలంలో ఒక అన్న క్యాంటీన్ , గత తెలుగుదేశం పర్వతంలో అమలైన పెళ్ళికానుక పండుగ తోఫాలు, చంద్రన్న బీమా లాంటి పథకాలను మరల ప్రజలకు అందిస్తామని తెలిపారు. అమరావతి రాజధాని నిర్మాణం పోలవరం ప్రాజెక్టు నిర్మాణం నెల్లూరు ప్రజల విమానాశ్రయం కాలం సాకారం అవుతుంది తెలిపారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రధానమంత్రి అవుతారని రాష్ట్రంలో ముఖ్యమంత్రిగా నారా చంద్రబాబు నాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇరువురు జోడెద్దులుగా పని చేస్తారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధికి డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే సాధ్యమవుతుంది తెలిపారు. జూన్ 13వ తారీఖున ఆంధ్ర రాష్ట్రానికి పట్టిన శని విరగడవుతుందని తెలిపారు. మండలంలోని 14 పంచాయతీల తెలుగుదేశం బిజెపి జనసేన పార్టీల ముఖ్య నాయకులు ఉమ్మడి కార్యచరణతో మండలంలో అత్యధిక మెజార్టీ కూటమి అభ్యర్థులకు వచ్చేటట్లు చూడాలని తెలిపారు.

## మేకపాటి గెలుపు ఉదయగిరి అభివృద్ధికి మలుపు



**జలదంకి, మేజర్ న్యూస్ :–** జలదంకి మండలంలోని తిమ్మసముద్రం గ్రామంలో సర్పంచ్ రావి ప్రసాద్ నాయుడు ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేసి ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్ రెడ్డి ని ఎంపీ అభ్యర్థి విజయసాయిరెడ్డి లను గెలిపించాలని కోరారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు సీఎం జగన్మోహన్ రెడ్డి అందించిన సంక్షేమ పథకాలను గుర్తుచేసుకొని మరల ముఖ్యమంత్రి గా ఆశీర్వదిచలన్నారు... ఎమ్మెల్యేగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి,ని ఎంపీగా విజయసాయిరెడ్డి గెలుపు తధ్యమని స్పష్టం చేశారు.టిడిపి నాయకులు గత 14 ఏళ్లుగా ఏమి చేశారని ప్రజలను ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు. సీఎం జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన ప్రతి హామీ నెరవేర్చి మాట నిలబెట్టుకున్నాడన్నారు. వైసీపీ గెలుపు కోసం కేశవరం పంచాయతీ నుంచి అత్యధి కా మెజారిటీ వచ్చేందుకు ఖుషి చేస్తామని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండ రెడ్డి, సొసైటీ చైర్మన్ కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, కమ్మవారిపాలెం సర్పంచ్ తమ్మినేని సతీష్ నాయుడు, ఉప సర్పంచ్ గానది రవిచంద్ర, మాజీ సర్పంచ్ లేటు సుధీర్ బాబు,గద్దగుంట రవి, వార్డ్ సభ్యులు రాదా క్రిష్టాన, పొట్లూరు మాల్యాద్రి,కొండరాజు మాల్యాద్రి, గ్రామ ప్రజలు తదితరులు పాలుగోన్నారు.

# సర్వేపల్లి నియోజకవర్గం

## పూర్తిగా ఖాళీ అవుతున్న బోగోలు వైసీపీ.

- టీడీపీ లోకి వరుస చేరికలు
- బోగోలు పంచాయతీ 1వ వార్డు మెంబర్ మేకల హెప్సిబా టీడీపీ లో చేరిక
- బోగోలు పంచాయతీ నుండి 100 కుటుంబాలు వైసీపీ ని వీడి టీడీపీ లో చేరిక
- వైసీపీ కోలుకోవడం కష్టమంటున్న రాజకీయ విశ్లేషకులు



**బోగోలు మేజర్ న్యూస్:**–బోగోలు మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పూర్తిగా ఖాళీ అయిపోతుంది. గ్రామాలకు గ్రామాలు వైసీపీని వీడు తెలుగుదేశం పార్టీలో చేరుతున్నాయి. ప్రతినిత్యం బోగోలు వైసిపి నుండి టీడీపీ లోకి చేరికలు జరుగుతూ ఉండటంతో వైసిపికి దెబ్బ మీద దెబ్బ తగులుతూనే ఉంది. బోగోలు పంచాయితీ ఒకటవ వార్డు కప్పరాళ్ళ తిప్ప వైసిపి మెంబర్ మేకల హెప్సీబా సోమవారం వైసీపీ ని వీడి తెలుగుదేశం పార్టీలో చేరింది. హెప్సిబా తో పాటు బెల్లంకొండ దివ్య, తదితర 100 కుటుంబాల వారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరారు..పార్టీలో ప్రతి ఒక్కరికి సముచిత స్థానం కల్పిస్తానని వారికి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా పార్టీలో చేరిన నేతలు మాట్లాడుతూ గత ఐదేళ్ల వైసిపి పాలనలో ఎలాంటి అభివృద్ధి లేదని, పంచాయతీలో కనీస అభివృద్ధి కార్యక్రమాలు కూడా చేపట్ట లేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. తెలుగుదేశం పార్టీ, చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యమని నమ్మి, కావ్య క్రిష్ణారెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు చూసి ఆయనపై నమ్మకంతో తెలుగుదేశం పార్టీలో చేరడం జరిగిందని వారు తెలిపారు.తాజాగా బోగోలు లో జరుగుతున్న రాజకీయ పరిస్థితులు గమనిస్తున్న రాజకీయ విశ్లేషకులు వైసిపి బోగోలులో కోలుకోవడం కష్టమని భావిస్తున్నారు. తెలుగుదేశం పార్టీకి గతంలో ఎన్నడూ లేని భారీ మెజారిటీ ఈసారి సాధిస్తుందని తెలియజేస్తున్నారు.ఈ కార్యక్రమంలో క్రాంతి, మనోహర్, హెజ్ కెల్, ప్రభాకర్, తదితరులు పాల్గొన్నారు

## సంక్షేమ పథకాలను ప్రజలకు అందించింది వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ యే-నగర నియోజక అభ్యర్థి ఖలీల్ అహ్మద్.



**నెల్లూరు పొలిటికల్ న్యూస్:**ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను దృష్టిలో వుంచుకొని మాట తప్పకుండ సచివాలయ, వాలంటీర్ వ్యవస్థను ఏర్పాటు చేసి కరోనా లాంటి కష్ట సమయంలో ప్రతి సంక్షేమ పథకాన్ని లబ్ధిదారులకు అందించడం జరిగిందని ఎండి ఖలీల్ అహ్మద్ తెలిపారు.నెల్లూరు నగరంలోని 42, 4వ డివిజన్ లలో నగర నియోజకవర్గ అభ్యర్థి ఎండి.ఖలీల్ అహ్మద్, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్ ఖాన్ ఖుద్దూస్ నగర్ ఆర్చి, అమీనియా మసీదు, యుసిఫియా మసీదు, మీరా మొహిద్దీన్ రోడ్డు, జాకీర్ హుస్సేన్ నగర్, తదితర ప్రాంతాలలో వై.ఎస్.ఆర్.కాంగ్రెస్ పార్టీ ప్రజలకు చేసిన మేలును వివరిస్తూ, కరపత్రాలను పంచుతూ ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు షేక్ కరిముల్లా, పోలంరెడ్డి లక్ష్మీప్రత్యూష, వై.ఎస్.ఆర్.సి.పి. నగర అధ్యక్షులు సన్నపురెడ్డి పెంచలరెడ్డి, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు ఆనం జయకుమార్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమం వైకాపాకే సాధ్యం

## సర్వేపల్లి నియోజకవర్గం వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి, రాష్ట్ర మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి.

ముత్తుకూరు, ఏప్రిల్ 29 (మేజర్ న్యూస్) వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పరిపాలనలోనే రైతు సంక్షేమం సాధ్యమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం బ్రహ్మ దేవం గ్రామపంచాయతీలో ఎన్నికల ప్రచారాన్ని మంత్రి నిర్వహించారు. మండల వైకాపా అధ్యక్షుడు మెట్ట విష్ణువర్ధన్ రెడ్డి కార్యక్రమం ఏర్పాట్లను పర్యవేక్షణ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులు ఆయనకు ఘన స్వాగతం పలికారు. మెట్టా అనుచరులు గజమాలతో సన్మానం చేశారు. అనంతరం మంత్రి ప్రచార రథంపై ఎన్నికల గురించి మాట్లాడారు. రాష్ట్ర మాజీ మంత్రి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి లాగా మోసం చేసి అలవాటు లేదన్నారు. సోమిరెడ్డి మంత్రిగా ఉన్నప్పుడు రైతులను దోచుకున్నాడని మిల్లర్ల దగ్గర కోట్లు దండుకున్నాడని రాష్ట్ర మంత్రి కాకాణి విమర్శించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఎన్నికల మేనిఫెస్టో చక్కగా ఉందన్నారు. ప్రభుత్వ పథకాలు కొనసాగిస్తూ పాలనచేసే విధంగా మేనిఫెస్టో వచ్చిందన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఎన్నో అభివృద్ధి పనులు చేశామన్నారు.



సర్వేపల్లి ప్రజలు ఫ్యాన్ గుర్తుకు ఓట్లు వేసి వైకాపా నును గెలిపించాలని కోరారు. రాష్ట్రంలో రాబోయేది వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అన్నారు. బ్రహ్మ దేవం గ్రామ అభివృద్ధికి కోట్ల రూపాయలు ఖర్చు పెట్టామని సంక్షేమాన్ని కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సుగుణ, వైకాపా సర్పంచ్లు సుధాకర్, దువ్వూరు హారిక రెడ్డి ,కృష్ణవేణి, ప్రతాప్, ఎంపిటిసి సభ్యులు హైమావతి ,బ్రహ్మయ్య, మండల కో ఆప్షన్ సభ్యులు షేక్ జమీల్, స్థానిక నాయకులు కట్టాసుబ్రహ్మణ్యం, షేక్ మస్తాన్, బషీర్, జడ్పిటిసి వెంకటసుబ్బయ్య, వాటి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# భాజపా ప్రభుత్వంలో కులాలు, మతాల మధ్య చిచ్చు.



## ఎన్నికల ప్రచారంలో మాజీ కేంద్రమంత్రి చింతామోహన్.

ముత్తుకూరు ఏప్రిల్ 29( మేజర్ న్యూస్) కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం కులాలు, మతాల మధ్య చిచ్చు పెడుతుందని మాజీ కేంద్రమంత్రి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చింతామోహన్ విమర్శించారు. సోమవారం ముత్తుకూరులో బస్టాండ్ సెంటర్ నందు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారానికి ఆయన శ్రీకారం చుట్టారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలు చేయబోయే ఎన్నికల హామీలను కరపత్రాల రూపంలో ప్రజలకు పంచిపెట్టారు. ఆయనతోపాటు ఎమ్మెల్యే అభ్యర్థి చంద్రశేఖర్, మండల పార్టీ అధ్యక్షులు నాగరాజు, మహిళా కార్యకర్తలు ఉన్నారు. వ్యాపారస్తులు, ఆటో యూనియన్లు, ప్రజలను కలిసి కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేయాలని మాజీ కేంద్రమంత్రి కోరారు. కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వస్తే ప్రత్యేక హోదా తీసుకొస్తామన్నారు. భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం అవినీతిమయంగా మారింది అన్నారు. కేంద్రంలో అధికారంలోకి వస్తే ఖచ్చితంగా రుణమాఫీ చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సర్వేపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే అభ్యర్థిగా బిసి కులాలకు అవకాశం కల్పించామని ఓటర్లు గుర్తించి ఓట్లు వేయాలన్నారు. కాంగ్రెస్ పార్టీతోనే సంక్షేమం వస్తుందని మాజీ కేంద్రమంత్రి పేర్కొన్నారు. ఈ ప్రచారంలో మహిళా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# ఉదయగిరి లో వైసీపీకి ఎదురు దెబ్బ..!

**కలిగిరి మండలం వైసిపి ఖాళీ, ఎంపీపీ, ఎంపీటీసీలు,సర్పంచ్ లు, ముఖ్య నేతలు, వేమిరెడ్డి కాకర్ల సమక్షంలో టిడిపి తీర్థం..!**

**భళారే భళ చిరంజీవి రెడ్డి బైకు ర్యాలీ అదిరింది..!**

**చిరంజీవి రెడ్డి నాయకత్వంలో వింజమూరు వినింది..!**

**పాత కొత్త కలయికతో కలిసికట్టుగా పని చేద్దాం విజయాన్ని సాధిద్దాం..!**

**అందరి నినాదం ఒకటే, ప్రజా సేవకులు వేమి రెడ్డి కాకర్ల గెలవాలి, ఉదయగిరి కోటలో తెలుగుదేశం జెండా ఎగరాలి..!**



నెల్లూరు ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ లు శ్రీమంతులు అని వారిని గెలిపించుకుంటే ఉదయగిరి అన్ని రంగాలుగా అభివృద్ధి చెందడంతో పాటు ప్రతి ఒక్క కుటుంబానికి న్యాయం జరుగుతుందని.

**మేజర్ న్యూస్ ( కలిగిరి)::::** ఉదయగిరి నియోజకవర్గం లో వైసిపి పార్టీకి గట్టి ఎదురు దెబ్బ తగిలింది. వైసిపి పార్టీ టికెట్ ఆశించిన రాష్ట్ర పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవి రెడ్డి, గత వారంలో టిడిపి యువ నాయకుడు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు సమక్షంలో మంగళగిరిలోని పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం తీర్థం పుచ్చుకున్నారు. సోమవారం ఆయన అనుచర వర్గంతో కలిగిరి మండలం అనంతపురం గ్రామం నుండి సుమారు 3000 బైకులతో కలిగిరి మీదుగా వయా నాగిరెడ్డిపాలెం మీదుగా వింజమూరు మండలం బొమ్మరాజు చెరువు సమీపంలోని నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయం వరకు ర్యాలీగా వచ్చారు. ఆ ర్యాలీ చూసిన జనం భళారే భళా చిరంజీవి రెడ్డి ర్యాలీ అదిరింది వైసిపి బెదిరింది కలిగిరి లో వైసీపీ ఖాళీ అయింది ఉదయగిరి కోటకు బీటలు పడ్డాయని విశ్లేషకులు చర్చించుకోవడం గమనార్హం. ఆ తర్వాత జరిగిన కార్యక్రమంలో నెల్లూరు ఉమ్మడి ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఉదయగిరి ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ సమక్షంలో కలిగిరి ఎంపీపీ, ఎంపీటీసీలు సర్పంచులు, మాజీ సర్పంచులు, వార్డ్ నెంబర్ లు ముఖ్య నాయకులు సుమారు 1000 మందికి పైగా తెలుగుదేశం పార్టీలో చేరారు. వారందరికీ ఎంపీ అభ్యర్థి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి కాకర్ల సురేష్ మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి కంభం విజయరామిరెడ్డిలు తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి సాధారంగా పార్టీలోనికి ఆహ్వానించారు.ఈ సందర్భంగా ముఖ్య నేతలు మాట్లాడుతూ పాత కొత్త కలయికతో కలిసికట్టుగా పనిచేసి తెలుగుదేశాన్ని గెలిపించాలన్నారు. నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని, జగన్ మోసం రెడ్డి పాలనలో అందరికీ అన్యాయం జరిగిందని దీనిని కలిసికట్టుగా ఎదుర్కోవాలన్నారు. రామరాజ్యం వస్తుందన్నారు.ఈ సందర్భంగా మెట్టుకూరు చిరంజీవి రెడ్డి మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా సేవ చేసే ఇద్దరు సేవకులు దొరకడం మన అదృష్టం అన్నారు. వారి నాయకత్వాన్ని బలపరిచేందుకు వైసీపీ ను వీడి తెలుగుదేశంలో చేరినట్లు తెలిపారు. వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారిని కాకర్ల సురేష్ గారిని గెలిపించుకుంటే వారి నాయకత్వంలో గతంలో ఎన్నడు చూడని అభివృద్ధిని సంక్షేమాన్ని చూడవచ్చు అన్నారు. ఉదయగిరి సస్యశ్యామలం అవుతుందని, అందుచేత వారి నాయకత్వాన్ని బలపరిచేందుకు నా వెంట నడిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శాంతకుమారి మాట్లాడుతూ శ్రీరాముడు లాంటి చంద్రబాబు నాయుడు గారిని భువనేశ్వరి గారిని నిండు సభలో అవమానించారని, హేళన చేశారని, శ్రీరాముడు లాగా బాధపడిన చంద్రబాబు వచ్చే ఎన్నికల్లో విజేయుడుగా నిలుస్తారని రామరాజ్యం వస్తుందని, సీతారాముల కథను వర్ణించారు.అనంతరం వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, కాకర్ల సురేష్ లు మాట్లాడుతూ ప్రజాసేవ చేసేందుకు రాజకీయాల్లోకి వచ్చామని ఆశీర్వదిస్తే అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. తెలుగుదేశం అధినేత నారా చంద్రబాబు నాయుడు ని ముఖ్యమంత్రి చేసుకుంటే పరిశ్రమలు వస్తాయని ఉపాధి దొరుకుతుందని రాజధాని నిర్మాణం జరుగుతుందని పోలవరం ప్రాజెక్టు పూర్తవుతుందని సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయని అభివృద్ధి జరుగుతుందని బాబు పాలనలో రాష్ట్ర సుభిక్షంగా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం జిల్లా ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి మాజీ ఎమ్మెల్యేలు మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి, కంభం విజయరామి రెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు పొన్నుబోయిన చంచల బాబు యాదవ్, మేకపాటి శాంతకుమారి జనసేన ఉదయగిరి నియోజకవర్గం ఇన్చార్జి కొట్టే వెంకటేశ్వర్లురాష్ట్ర కార్యదర్శిలు మన్నేటి వెంకటరెడ్డి బొబ్బూరి వెంగళరావు 8 మండలాల తెలుగుదేశం జనసేన బిజెపి మండల కన్వీనర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించాలి

**- జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్**



నెల్లూరు కలెక్టరేట్ (మేజర్ న్యూస్ ). 2024 సాధారణ ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ విజయవంతంగా పూర్తయిందని, ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులందరూ భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు ఎన్నికల ప్రవర్తన నియమావళిని తప్పకుండా పాటించి జిల్లా యంత్రాంగానికి సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హరి నారాయణన్ సూచించారు. సోమవారం సాయంత్రం కలెక్టరేట్ లోని ఎస్ ఆర్ శంకరన్ విసి హాలులో నామినేషన్ల ఉపసంహరణ అనంతరం ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులతో కేంద్ర ఎన్నికల పరిశీలకుల సమక్షంలో కలెక్టర్ సమావేశం నిర్వహించారు. తొలుత నామినేషన్ల పరిశీలన, ఉపసంహరణ అనంతరం ఎన్నికల బరిలో నిలిచిన అభ్యర్థులకు కలెక్టర్ ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మార్చి 16వ తేదీ భారత ఎన్నికల సంఘం ఎన్నికల షెడ్యూల్ ను విడుదల చేసిందని, అప్పటినుంచి ఇప్పటివరకు మోడల్ కోడ్ ఆఫ్ కాండక్ట్ (ఎన్నికల ప్రవర్తన నియమావళి) రాజకీయ పార్టీలకు వర్తించిందని, అభ్యర్థులు ఖరారయ్యారు కాబట్టి ఇప్పటినుంచి ప్రవర్తన నియమావళి అభ్యర్థులందరికీ వర్తిస్తుందని కలెక్టర్ స్పష్టం చేశారు. జిల్లాలో పదిమంది అబ్జర్వర్లు ఎన్నికల ప్రక్రియను నిశితంగా పరిశీలిస్తున్నారని, అభ్యర్థులందరూ ఎన్నికల నియమ నిబంధనలను తూచా తప్పకుండా పాటించాలన్నారు. మతం, కులం పేరుతో ఓట్లు అడగరాదని, మతపరమైన ప్రదేశాల్లో ప్రచారం చేయరాదని, వ్యక్తిగతంగా ఎవరిని విమర్శలు చేయకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించుకోవాలని సూచించారు. అభ్యర్థులందరూ ఎలక్షన్ ఎక్స్పెండిచర్ రికార్డును నిర్వహించాలని, ప్రతి ఖర్చును అందులో నమోదు చేయాలని సూచించారు. ఎన్నికల సంఘం నిబంధనల మేరకు మాత్రమే ఎన్నికల ఖర్చులు చేయాలన్నారు. నామినేషన్ల సమయంలో ఇచ్చిన బ్యాంక్ అకౌంట్ ద్వారా మాత్రమే లావాదేవీలు నిర్వహించాలని, పదివేల కంటే ఎక్కువ నగదు వినియోగించాలంటే చెక్కులు, అకౌంట్ ద్వారా మాత్రమే లావాదేవీలు జరపాలన్నారు. పోలింగ్ కు ముందు లోగా అకౌంట్స్ ను మూడుసార్లు ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ కు చూపించాలన్నారు. అన్ని ఎన్నికల అనుమతులను సువిధ పోర్టల్ లో పొందాలన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అభ్యర్థులు తమ దృష్టికి తీసుకురావాలని చెప్పారు. క్రిమినల్ కేసులు ఉన్న అభ్యర్థులు కేసుల వివరాలను తెలుపుతూ మూడుసార్లు వార్తాపత్రికలో ప్రకటనలు ఇవ్వాలని, కేబుల్ టీవీ లో కూడా ప్రసారం చేయాలని సూచించారు. ఈసారి పోస్టల్ బ్యాలెట్ ఓట్లను ఫెసిలిటేషన్ సెంటర్లలో మాత్రమే వినియోగించుకునేలా ఎన్నికల సంఘం ఆదేశాలు జారీ చేసిందని, ఆమేరకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు చేపడుతున్నట్లు చెప్పారు. అలాగే వికలాంగులు, 85 సంవత్సరాలు దాటిన వృద్ధుల అనుమతి మేరకు ఇంటి వద్దనే ఓటు వేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు చెప్పారు. జిల్లాలో 1712 మందిని ఇందుకు గుర్తించినట్లు చెప్పారు. ఏవైనా ఫిర్యాదులు ఉంటే సి విజిల్ యాప్, ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ను వినియోగించుకోవాలని అభ్యర్థులకు సూచించారు. ఏదైనా సమస్య ఉంటే వెంటనే తెలపండి : అబ్జర్వర్లు రామ్ కుమార్ గౌతమ్, నితిన్ సింగ్ బదారియ....

కేంద్ర ఎన్నికల పరిశీలకులు రామ్ కుమార్ గౌతమ్, నితిన్ సింగ్ బదారియ అభ్యర్థులతో మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియలో ఎటువంటి సమస్య ఉన్న తాము అందుబాటులో ఉంటామని, తమ దృష్టికి తీసుకురావాలని అభ్యర్థులకు సూచించారు. అభ్యర్థులందరూ ఎన్నికల ప్రవర్తన నియమావళి మేరకు నడుచుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో డిఆర్ఓ లవన్న, వివిధ రాజకీయ పార్టీల అభ్యర్థులు, ప్రతినిధులు పాల్గొన్నారు.

# టీడీపీ సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఒక్కరి సంక్షేమం



**రూరల్ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి**

**కాకుపల్లి గ్రామం పసుపుమయం**

నెల్లూరు రూరల్ ( మేజర్ న్యూస్)తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ పథకాలతో ప్రతి ఒక్కరి సంక్షేమం, అభివృద్ధి సాధ్యమని, రాబోయే ఎన్నికల్లో చంద్రబాబు నాయుడిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన అవసరం ఎంతో అవసరమని ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని కాకుపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే 18 సంవత్సరాల నిండిన ప్రతి మహిళకు ఆడబిడ్డ నిధి క్రింద నెలకు 1500 రూపాయలు నేరుగా మీ ఇంటికే చేరుతాయని పేర్కొన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే తల్లికి వందనం పేరుతొ ఇంట్లో చదువుకొనే ప్రతి బిడ్డకు సంవత్సరానికి 15వేల రూపాయలు నేరుగా ఆ తల్లికే చేరుతాయన్నారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయితే దీపం పేరుతొ ప్రతి ఇంటికి సంవత్సరానికి 3 సిలిండర్లు ఉచితంగా ఇస్తారని, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తారని ఆయన పేర్కొన్నారు. వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకముందు నిత్యావసర ధరలు ఎలా ఉన్నాయి ? వై.ఎస్.ఆర్. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత నిత్యావసర ధరలు ఎలా పెరిగాయో ఒక్కసారి ఆలోచించాలన్నారు. ఎన్నికలు ఉన్నా, లేకున్నా నిరంతరం ప్రజల మధ్యనే ఉన్నానని ఆయన భరోసా ఇచ్చారు. తెలుగుదేశం పార్టీ తరఫున నెల్లూరు పార్లమెంటు సభ్యులుగా పోటీ చేస్తున్న వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డిని అలాగే నెల్లూరు రూరల్ నియోజకవర్గం నుంచి పోటీ చేస్తున్న నన్ను సైకిల్ గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి ఆశీర్వదించండి అని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో కాకుపల్లి నేతలు కోసూరు సుభాషిని, కోసూరు కేశవులు, కుడుముల నాగేశ్వరరావు గౌడ్, ఉప్పల ఈశ్వరయ్య, శివ తదితరులు పాల్గొన్నారు.

# వైసిపి ప్రభుత్వం లో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కు గండి...!

**-నెల్లూరు కాంగ్రెస్ పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల రాజు**



నెల్లూరు (మేజర్ న్యూస్) గతంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఉమ్మడి ఆంధ్రరాష్ట్రంలో ఎంతో కష్టపడి ఎస్సీ ఎస్టీలకు సబ్ ప్లాన్ తీసుకురావడం జరిగిందని కానీ వైసీపీ ప్రభుత్వం రాగానే ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ కు గండి కొట్టారని నెల్లూరు కాంగ్రెస్ పార్లమెంటరీ అభ్యర్థి కొప్పుల రాజు ఆవేదన వ్యక్తం చేశారు. నగరంలోని రైల్వే ఫిట్టర్స్ రోడ్ రంగనాయకులపేట పెన్నా తీరం వెంబడి మిత్రపక్షాలతో కలిసి సోమవారం ఆయన రోడ్ షో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలుగా వేల కోట్ల రూపాయలు ఎస్సీ ఎస్టీ వర్గాలకు చెందాల్సిన నిధులు పూర్తిగా పక్కదారి పట్టించారని, తద్వారా దళితులకు ఆదివాసీలలో నిరుద్యోగం తాండవిస్తుందని తెలిపారు. తాను రాత్రింబవళ్లు ఎంతగానో కష్టపడి ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ రూపకల్పనకు నాయకత్వం వహించి దానిని చట్టం చేసేంతవరకు విశ్రమించకుండా కష్టపడితే నేడు ఆ చట్టాన్ని పూర్తిగా వైసిపి ప్రభుత్వం గండి కొట్టి తుంగలో కలిపేసారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ పార్టీ అధికారంలో రాగానే పూర్తిగా చట్టపరంగా ఎస్సీ ఎస్టీలకు రావాల్సిన నిధులు, యువతకు ఉద్యోగాలు అందజేస్తామని ఆయన తెలియజేశారు అదే విధంగా స్వతంత్రం సాధించి 75 ఏళ్లు దాటిన దళితులలో పేదరికం ఇంకా తాండవస్తుందని, ఉద్దేశపూర్వకంగానే ఈ వైసీపీ తెలుగుదేశం పార్టీలు దళితులకు బీసీలకు మైనార్టీలకు మాయ మాటలు చెప్పి ఓటు బ్యాంకులుగా మార్చుకుని డబ్బు ఆశ చూపించి వారి జీవితాలను దుర్భరం చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. నెల్లూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చేవూరు దేవ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ కేసుల నుండి విముక్తి పొందాలని ఢిల్లీలో బిజెపి పెద్దల దగ్గర ఊడిగం చేస్తున్నారని సొంత ప్రయోజనాలు తప్ప రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశానికి వైసీపీకి పట్టడం లేదని, ఈ బిజెపి రెండు పార్టీలతో తోలుబొమ్మలాడుతుందని ప్రజలు అప్రమత్తమై తెలుగుదేశానికి వైసీపీకి ఓటు వేయకుండా కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని అందుచేత కాంగ్రెస్ పార్టీ నెల్లూరు పార్లమెంట్ అభ్యర్థిగా కొప్పల రాజుకు హస్తం గుర్తుపై మిత్రపక్షమైన సిపిఎం నెల్లూరుఎమ్మెల్యే అభ్యర్థి మూలం రమేష్ కు ఓటు వేసి గెలిపించుకోవాలని ఆయన అభ్యర్థించారు. ముఖ్యంగా ఈ రోడ్ షోలో అధిక సంఖ్యలో మహిళలు తమ నీరాజనాలు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మీడియా ఇంచార్జ్ కే సంజయ్ కుమార్ సుధీర్ కత్తి శ్రీనివాసులు మోహన్ రావు శోభన్ జిల్లా కాంగ్రెస్ ఎస్సీ నాయకులు మోహన్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలింగ్‌కు ముందే సిటీలో వైసీపీ ఖాళీ

**- టీడీపీలోకి నెల్లూరు నగర నియోజకవర్గం నుంచి భారీగా చేరికలు**

**- పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించిన డాక్టర్ పొంగూరు నారాయణ**



నెల్లూరు సిటీ ( మేజర్ న్యూస్)నెల్లూరులో ఇక ఎన్నికలకు ముందే వైసీపీ ఖాళీ కాబోతుందా అంటే... అవుననే అంటున్నారు ఇటు ప్రజలతో పాటు విశ్లేషకులు... అవును నిజమే... ఎన్నికలకు ముందే వైసీపీ ఖాళీ కాబోతోంది... సీఎం జగన్ అవినీతి, నియంత పోకడలు, స్థానికంగా వైసీపీ శ్రేణులకు గుర్తింపు లేకపోవడం వెరసీ... విసుగు చెందిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు టీడీపీ కూటమిలోకి భారీగా తరలి వస్తున్నారు. వైసీపీలో తగిన గుర్తింపు లేక, అధికార పార్టీ నేతల అరాచకాలు తాళలేక.. యువతతో సహా.. అన్ని వర్గాల ప్రజలు టీడీపీ, జనసేన, బీజేపీ సంయుక్త కూటమిలోకి వచ్చేందుకు ఆశక్తి చూపుతున్నారు. రోజురోజుకు నెల్లూరు సిటీలో కూటమి అభ్యర్థుల సమక్షంలో పార్టీలో విపరీతంగా చేరుతుండడమే ఇందుకు ప్రత్యక్ష నిదర్శనం...

నెల్లూరు గోమతినగర్ క్యాంప్ కార్యాలయంలో మాజీ మంత్రి, సిటీ టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పొంగూరు నారాయణ, జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ ఆధ్వర్యంలో నగర నియోజకవర్గ పరిధిలోని పలువురు భారీగా టీడీపీ తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారందరికీ నారాయణ, అబ్దుల్ అజీజ్ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. టీడీపీలో చేరిన వారందరికీ సముచితస్థానం ఇస్తామని, అండగా ఉంటామని వారు భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా డాక్టర్ పొంగూరు నారాయణ మాట్లాడుతూ నెల్లూరు నగర నియోజకవర్గంలో ప్రతి రోజు ఏదోక ప్రాంతం నుంచి వచ్చి టీడీపీని బలపరస్తూ పార్టీలో చేరుతుండడం సంతోషంగా ఉందని, పార్టీకి మరింత బలం చేకూరుతుందని చెప్పారు

**విజయసాయిరెడ్డి.. వేమిరెడ్డి మీద అవాక్కులు చవాకులు**

**పేలితే ప్రజలు తరిమి తరిమి కొడతారు.**

**తస్మాత్ జాగ్రత్త మాస్ వార్నింగ్ ఇచ్చిన వంటేరు.**



కావలి మేజర్ న్యూస్: కావలి పట్టణంలో నెల్లూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో సోమవారం సాయంకాలం కావలి మాజీ శాసనసభ్యులు వంటేరు వేణుగోపాల్ రెడ్డి అలాగే తెలుగుదేశం నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర మరియు జనసేన నాయకులు అలహరి సుధాకర్ కలిసి పాత్రికేయుల సమావేశం నిర్వహించి అనంతరం వంటేరు మాట్లాడుతూ, విజయ్ సాయి రెడ్డి పై వంటేరు వేణుగోపాల్ రెడ్డి ధ్వజమెత్తారు ఆడిటర్ అంటే వారి దగ్గరకు వచ్చే వ్యాపారస్తులు కానీ ఇతర ఏ కంపెనీలైన వారికి మంచి సలహాలుఇస్తూ చేస్తున్న అకౌంట్లో ఎక్కడ కూడా తేడా లేకుండా చేసే విధంగా ఉండాలి. మంచి పరిపాలన ప్రజలకి అందించా లంటే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావాలని అలాగే వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ఎంపీగా ప్రజలు గెలిపించాలని తెలుగుదేశం పార్టీ ఉమ్మడి కావలి నియోజకవర్గం అభ్యర్థి కావ్య కృష్ణారెడ్డి అత్యధిక ఓట్లతో గెలిపిస్తారని ఆయన ధ్రుడ సంకల్పంతో తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు గుత్తికొండ కిషోర్ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కుట్టు బోయిన రాజారావు జనసేన నాయకులు అలహరి సుధాకర్ బిజెపి నాయకులు పూనూరు మాధవి, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**భవిష్య భారత్ అవగాహన సదస్సు- సంచారి**

**వ్యవస్థాపకులు దాసరి శ్రీనివాసులు**



నెల్లూరు న్యూస్:ఆంధ్రప్రదేశ్ లో బిజెపి పార్టీ కూటమిగా ఏర్పడిందని, ప్రతి ఒక్కరూ మోడీని గ్రహించాలని సంచారి వ్యవస్థాపకులు దాసరి శ్రీనివాసులు ఐఏఎస్ తెలిపారు. ఈ సందర్భంగా దాసరి శ్రీనివాసులు మాట్లాడుతూ బిజెపి కి 400 సీట్లు తనదైన శైలిలో విజయంసాధిస్తుందని తెలిపారు. . ఈ కార్యక్రమంలో గుత్తా సురేష్ తదితరులు పాల్గొన్నారు.